ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phones: Editorial—72127
Office: Three Lines—72124

Regd. No. H/SD-6: ... ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉచిత నేత్రపరీక్ష

ఒక ఆప్థాల్మిక్ సర్జన్, ఇంటి వద్దనుండే ఉచితంగా నేత్రపరీక్ష చేయించుకొనుటకు మం పడింది పీ రత్నను సమయాన్ని అడుగుకోండి

క్రిసెంట్

ఆప్టికల్ అండ్ క్లినిక్

5-1-912/1 ఉస్మానియా మెడికల్ కాలేజి ఎదుట పుత్లిబౌలి హైదరాబాద్, ఫోను 51158 వేళలు ఉ. 8 నుండి రా. తి 8.00 వరకు

మీరు గనుక

మా ప్రింటెడ్ సిల్క్ చీరెలను

చూడనట్లయితే తప్పక కొనుగోలు చేయండి

ప్రత్యేక డిజైనులలో గలవు

బాబూ చంద్ అండ్ కంపెనీ

అబిడ్స్ రోడ్ హైదరాబాద్ ఫోను 56288

(Khan & Sons)

సంపుటి : 14 సంచిక 340 • సికింద్రాబాద్ 16—9—1974 సోమవారం • 4 పేజీలు : 18 పైసలు

కృష్ణా, గోదావరి కాల్వల అభివృద్ధికి ప్రభుత్వ దృఢ సంకల్పం

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కృష్ణమూర్తినాయుడు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15

నదీజలాల వినియోగాన్ని మెరుగు పరిచేందుకై కృష్ణా, గోదావరి నదుల కాల్వలను అధునికీకరించేయాలని ప్రభుత్వం తలపెట్టినట్లు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ చెప్పారు.

"ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్"లో నేడు ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో పసంగిస్తూ రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి, నిర్మాణ కార్యక్రమాలన్నీ ఎన్నికల్లో ఇంజనీర్ల నిరుద్యోగం సమస్య పరిష్కారం కాగలదని ఆయన అన్నారు.

దేశం అభివృద్ధికి దీక్షబూనవలసిందిగా ఇంజనీర్లకు విజ్ఞప్తిచేస్తూ, రాష్ట్రంలో జరిగే పనుల వివరాలు అభివృద్ధికి 218 కోట్ల రూపాయలు, విద్యుత్ కు 419 కోట్ల రూపాయలు బడ్జెట్ పద్దులలో కేటాయించబడిన పని ఆయన అన్నారు.

స్వతంత్ర విశ్వేశ్వరయ్య జన్మదినం, సాధారణ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ప్రసంగించారు.

ఇంజనీరింగ్ రంగానికి దేశానికి మహత్తర సేవకుగాను సస్టైనబుల్ సీనియర్ సభ్యులైన శ్రీ ఎమ్. డి. గాడిల్, శ్రీ ఎస్. జి. జాఫ్రీలను సన్మానించింది.

ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో రాష్ట్రశాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ హెచ్. ఎస్. శేషగిరి రావు స్వాగతం చెబుతూ, దేశంలో విద్యుదుత్పాదన అసమతుల్యంగా ఉన్నదనీ, తత్ఫలితంగా పంట భూములకు నీరు పారుదల కొరకు పంపుసెట్లు వాడే రైతులు విద్యుత్ కొరతవల్ల బాధపడుతున్నారనీ, ఇప్పటికీ పల్లెటూళ్లకు విద్యుత్ సరఫరా కాలేదనీ, ఇలా అనేక సమస్యలు పారిశ్రామికాభివృద్ధిలో ఇంజనీరు నిమగ్నమవుతూ నిర్మాణాత్మక పాత్రను నిర్వహించవలసిన అవసరం ఉన్నదని అయన అన్నారు.

"గ్రామీణాభివృద్ధి"పై చర్చాగోష్ఠి జరిగింది.

కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. పద్మనాభయ్య వందన సమర్పణ చేశారు.

విద్యుచ్ఛక్తి కొరతవల్ల గుజరాత్ ఫ్యాక్టరీలలో వారానికి 5 రోజులు పని

అహ్మదాబాద్, సెప్టెంబర్ 15 (పి.టి.ఐ.)

విద్యుచ్ఛక్తి కొరతవల్ల గుజరాత్ ఫ్యాక్టరీలలో వారానికి ఐదురోజులు మాత్రమే పని జరిగేలా ఏర్పాటు చేస్తారు నిన్నటి నుండి అమలులోకి వచ్చిన ఈ ఏర్పాటువల్ల పక్షంరోజులలో పదుకోట్ల రూపాయలమేర ఉత్పత్తి దెబ్బతింటుందని అహ్మదాబాద్ టెక్స్‌టైల్ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అరవిందభాయ్ నిన్న అక్కడ పత్రికాముఖంగా చెప్పారు.

ఈ రాష్ట్రంలో వారానికి ఒక రోజు మినహాయించి, కాలిక్ పారిశ్రామిక కార్మికులు తమ జీతాలు రూపేణా యాభై శాతం రూపాయల సన్నగిల్లుతాయని శ్రీ అరవిందభాయ్ అన్నారు.

విద్యుచ్ఛక్తి పరిస్థితి ఎప్పుడు మెరుగు పడుతుందో తెలియదు ఇక ఈ దశ నుండి బయటపడాలంటే గుజరాత్ తోడ్పడాలంటే మంచి పారిశ్రామిక వేత్తలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పుతున్నారని అయన చెప్పారు.

1975లో ఉపగ్రహ ప్రయోగం వివరాలపై రష్యాతో ఒప్పందం

మాస్కో, సెప్టెంబర్ 15 (పి.టి.ఐ.)

భారతదేశం త్వరలో నిర్వహించదలచిన కృత్రిమ ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించిన వివరాలకు సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుతో ఒప్పందంపై చేసిన ఇక్కడ సంతకాలు జరిగాయి.

భారత రోదసీ పరిశోధనా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. ఏ. ధవన్ సోవియట్ విజ్ఞానశాస్త్రపరిషత్తు అధికారులతో అంతకు ముందు వివరంగా చర్చలు జరిపారు.

ప్రభుత్వ దృఢ సంకల్పం

జర్నలిస్టుల వేజ్‌బోర్డు సంబంధ రాంతంలోగా ఏర్పాటుకు వాగ్దానం

కొచ్చిన, సెప్టెంబర్ 15 (పి.టి.ఐ.)

వర్కింగ్ జర్నలిస్టులకు 25 శాతం బోరుడు సంవత్సరాలు లోగా ఏర్పాటు చేయగలమని తేలిందని కార్మికశాఖ మంత్రి శ్రీ కె. పి. మహమ్మదన్ నేడిక్కడ చెప్పారు.

వర్కింగ్ జర్నలిస్టులలో అసంతృప్తి పెరగకుండా ఉండేందుకు వేజ్‌బోర్డు సిఫారసులు అమలుపరిచేందుకు ఇప్పటికే ఎలాంటి పద్ధతులు అవలంబించాలి అనే విషయమై ఆలోచిస్తున్నామని ఆయన అన్నారు.

"గ్రామీణాభివృద్ధి"పై చర్చాగోష్ఠి జరిగింది.

కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. పద్మనాభయ్య వందన సమర్పణ చేశారు.

కృష్ణాజలాలట్రిబ్యునల్‌కు తిరిగి కర్ణాటక హాజరయే అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 (పి.టి.ఐ.)

ఈ మాసాంతంలోగా తిరిగి పారంభమయ్యే కృష్ణా జలాల ట్రిబ్యునల్ సమావేశాలకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి హాజరయే సూచనలు కానవస్తున్నాయి.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ఈ సంబంధంగా నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ గతనెల కర్ణాటక రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ట్రిబ్యునల్ సమావేశాలకు నుండి వాకౌట్ చేయడం ఆ సమావేశాలను బహిష్కరించినట్లు కాదని అన్నారు.

కృష్ణా జలాలను కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య పంచడంలో ఏర్పడిన వివాదానికి న్యాయాస్త్రత్యా పరిష్కార మార్గం ఏర్పడే వీలున్నదనీ, రాజకీయ పరమైన పరిష్కారం కుదిరే అవకాశం కూడా ఉన్నదనీ అన్నారు.

హేగ్‌లో ఫ్రెంచి రాయబారి విడుదలకు యత్నాల వైఫల్యం

హేగ్, సెప్టెంబర్ 15 (రాయిటర్)

రెడ్ ఆర్మీకి చెందిన ఉపాధ్యక్షుడు గెరిలాలు ఫ్రెంచి రాయబారిలో సహా 11 మంది సిబ్బందితులను ఇంకా విడుదల చేయలేదు రాయబార కార్యాలయం దిగ్బంధం ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

నిన్న ఉప్పందం కుదిరినట్టు వార్తలు వచ్చాయి దుండగులు ఎక్కడకు వెళుతున్నారో చెప్పాలని డచ్ ప్రభుత్వం పట్టుపట్టడంతో బందీలను విడుదల చేయడానికి గెరిలాలు నిరాకరించారు. ఫ్రెంచిరాయబారిని మినహా మిగిలిన వారిని మాత్రమే విడుదల చేస్తామని, 10 లక్షల డాలర్లు పరిహారం చెల్లించి, నిర్బంధంలో ఉన్న ఇతర గెరిల్లాలను కూడా విడుదలచేసినితరువాత, ఫ్రెంచి రాయబారిని విడుదల చేస్తామని గెరిల్లాలు చరతులు పెడుతున్నట్లు తెలుస్తున్నది

పసిఫిక్‌లో తిరిగి ఫ్రాన్స్ అణ్వాస్త్ర పరీక్ష

పారిస్, సెప్టెంబర్ 15 (యు.పి.ఐ.)

పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో తహితి సమీపాన ఫ్రాన్స్ నేడు తొలి అణ్వస్త్ర పరీక్షను నిర్వహించినదని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రకటించింది.

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి డాక్టర్ విల్లిస్ పెర్లియాన్ని విడిగానూ "ప్రపంచ పరులు వాయువుకి విరుద్ధ ఆంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని ఉల్లంఘిస్తూ ఫ్రాన్స్ తిరిగి వాతావరణంలో అణ్వాయుధాన్ని పేల్చినందుకు" తీవ్ర ఆందోళన తెలియజేస్తాడు.

ఫ్రాన్స్ మరో అణ్వస్త్ర పరీక్ష జరిపినట్టు తమకు స్పష్టమైన సమాచారం ఇచ్చినట్టు న్యూజీలాండ్ ప్రధాని జాన్ మాస్ రోలింగ్ తెలిపారు.

ఫ్రాన్స్ పసిఫిక్ మహాసముద్రంలో తమ అణ్వస్త్ర పరీక్షల పరంపరను పూర్తయినట్టు ఫ్రాన్స్, నేడు సూచనప్రాయంగా తెలిపినది అణ్వస్త్రపరీక్షలు జరిపిన ప్రదేశంలో ఇటీవల 1966 తరువాత తిరిగి మొదటి నౌకలు రాకపోకలు తిరిగి ప్రారంభం కావచ్చునని అధికారులంగా ప్రకటించారు

దేశంలో సాంఘిక, రాజకీయ వికాసానికి సంపూర్ణ విప్లవం

శాసన సభలలోనూ, బయటా ఆందోళనలు, నిర్మాణ కార్యక్రమాలకు జనసంఘ్ నిర్ణయం

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, సెప్టెంబర్ 15

సకలతోముఖమైన రాజకీయ, రాజకీయ పరిణామాలకు సాక్షి అయిన ఈ సంవత్సరం సభలలో, బయట ఆందోళనలకు సిద్ధంగా ఉండవలసిన నిర్మాణ కార్యక్రమాలకు రూపకల్పన చేయవలసి ఉన్నదని జనసంఘ్ నిర్ణయించింది. ఈ సంవత్సరం ఇప్పటికే పలు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో జనసంఘ్ పాల్గొనగలిగిన పార్టీ సిద్ధాంతాన్ని గతి ఐదురోజులుగా యిక్కడ జరుగుతున్న సమావేశాలలో రూపొందించింది.

నార్మమెంటు సభ్యుడు జనసంఘ్ అధ్యక్షుడు ఈ సమావేశాలను గురించి వివరిస్తూ పత్రికా ప్రతినిధులకు వివరిస్తూ తమవారి నిర్ణయాలలో నిష్పక్షపాతాన్ని, శాంతియుతమైన పద్ధతులలో సంపూర్ణ విప్లవాన్ని సాధిస్తుందని అన్నారు.

ఎన్నికలలో బ్యాలెట్ పెట్టెలను అరుదు మార్చడం ద్వారా అధికారులలో కొనసాగుతున్న అవినీతిని అరికట్టవచ్చునని అయన అన్నారు.

ఆర్థిక, సాంఘిక రంగాలలో సమానత్వాన్ని సాధించకుండా రాజకీయ రంగానికి సంబంధించిన నిర్ణయాలలో పాల్గొనడం వల్ల ప్రయోజనం లేదని అయన అన్నారు.

పత్రికా సమావేశంలో అయనతో పాటు ఆయన పాల్గొన్నారు.

ఆర్థిక, సాంఘిక రంగాలలో సమానత్వాన్ని సాధించకుండా రాజకీయ రంగానికి సంబంధించిన నిర్ణయాలలో పాల్గొనడం వల్ల ప్రయోజనం లేదని జనసంఘ్ అధ్యక్షుడు డాక్టర్ అటల్ బిహారీ వాజపేయి నేడిక్కడ ఈ సంపూర్ణ విప్లవ సాధనలో జనసంఘ్ అనుసరించవలసిన వ్యూహాలను వివరించారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైనదనీ, పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగకల్పన, ధరల నియంత్రణ, పేదరికం నిర్మూలన, ఆర్థిక అసమానతల నివారణ, ఆర్థిక స్వావలంబన, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత, అవినీతి నిర్మూలన, ఆర్థిక నేరాల నిరోధం, ఆర్థిక నేరస్థుల శిక్షణ, ఆర్థిక రంగంలో ప్రజల భాగస్వామ్యం, ఆర్థిక రంగంలో ప్రభుత్వ పాత్ర

రాష్ట్రంలో ఇతోధిక ప్రజాదరణ పొందుతున్న దేశీయ వైద్యం

ఆయుర్వేదము యనాని, ప్రకృతి యోగ మనెడి వైద్య విధానాల సమ్మేళనమే భారత దేశీయ వైద్యశాల హోమియో వైద్య విధానముకూడా యీ శాఖకే దేర్పబడినది.

ఆయుర్వేదముగాని, అలోపతిగాని హోమియోపతిగాని మరే సిద్ధాంతమైనాగాని ముఖ్యంగా మనం గమనించవలసినది శాస్త్రీయ దృక్పథం. నిజాయితీ మన స్ఫూరిగా మానవసేవ చేయాలనేసంకల్పం ఏకక్ష్య విధానం కూడా అన్ని రోగాలను నయంచేసుంచని గట్టిగా చెప్పలేము ప్రతి యొక్క వైద్యవిధానంగూడా గొప్ప జిజ్ఞాసువులచే పరిశోధింపబడి రూపొందించబడిన శాస్త్ర ప్రతిశాస్త్రంకూడా మానవులకు సాధారణంగా కలిగే సామాన్య వ్యాధులకు అతిసులభమైన చికిత్సా యుక్తులు రూపొందించడానికి ప్రయత్నం చేసున్నాయి ఈ దృక్పథం నుండి చూస్తే మన పూర్వపు విధానాలు ఎంతో సాధించారు. సుసుతుడికంటే, చరకుడికంటే మిన్న యగు శాస్త్రీయ విజ్ఞాన పరిశోధకులు ప్రపంచంలోని మరే దేశంలో కూడా జన్మించలేదని నానమ్మకం. ఆయుర్వేద శాస్త్రము కేవలము చికిత్సా శాస్త్రముకాదు మానవుడు ధర్మ, అర్థ, కామ, మోక్షముల నెడి నాలు పురుషార్థముల ననుసరించి జీవితమును సార్థకముచేసికొనుటకు వలయు విజ్ఞానమంతా యిందు పొందుపరచబడి యున్నది ఆయుర్వేదము అశాస్త్రీయమనే అసమంజస వాదాన్ని కట్టిపెట్టాలి ఆయుర్వేద వైద్యులు కూడా వారి పూర్వపు గొప్పతనాన్ని ప్రకటనూ చుతకటంమాని, ఆధునిక విజ్ఞానవేత్తల అనుభవాన్ని, కృషిని గ్రహించాలి శాస్త్ర పరంగా మనకు సంప్రాప్తమయ్యే పాశ్చాత్య విజ్ఞానానికి కాని పాచీన భారతీయ విజ్ఞానానికి కాని మనం దూరం కాకూడదు కుక్షుడు చెప్పినట్లు వైద్యుడగువాడు తదితర శాస్త్రములలో పరిచితుడుగా ఉండాలి వాటి సమంజసంగా మన విజ్ఞానంలో విలీనం చెయ్యాలి.

సర్వ విజ్ఞాన, దర్శన, శాస్త్రసమ్మేళన పూర్ణ సంగ్రహమైన వేదమే ఆయుర్వేదమనే విషయం నిజమైన ఆయుర్వేద వైద్యుడు గ్రహించాలి. ఆయుర్వేద మూల సిద్ధాంతాల నైజాన్ని సాకల్యంగా గ్రహించి ఆధునిక వైద్య విజ్ఞానంలోని సిద్ధాంతాలను విమర్శించి, గహించుతూ నేటి పరిస్థితుల కనుగుణంగా నూతన చికిత్సా విధానాన్ని రూపొందించి ఆయుర్వేద వైద్యుడు వైద్య విజ్ఞానంలో విజయం సాధించాలని నా కోరిక.

యునాని వైద్యము తొలి దొలుత గ్రీసు సందర్శించి తరువాత అరేబియా దేశమున అభివృద్ధి చెందింది. క్రమే పీ మొగలు చక్రవర్తుల కాలమున భారత దేశమునకు వచ్చి భారతీయ సంస్కృతిలో కలిసిపోయింది. ఈ నాడు యునాని వైద్యము భారతదేశములో తప్ప ఏ యితర దేశములో లేదు భారతదేశమున యునాని వైద్యము ఆయుర్వేదశాస్త్ర పద్ధతిమునొంది కేవలము భాషతప్ప యితర వైద్య సాంప్రదాయులలో ఆయుర్వేదముతో పోలికగలిగి యున్నది. ఈ శాస్త్రమున అనేక దేశముల ఓషధులు, చికిత్సా పద్ధతులు ఆహార నియమములు అనేక సంస్కృతులు విలీనమైనవంటే అతిశయోక్తి కాదు

ప్రకృతి చికిత్సయన మానవుణ్ణి రోగము నుండ విముక్తి చేయడమేకాక మానవుణ్ణి క్రమ జీవిత పథమున ప్రవేశ పెట్ట పయత్నించే శాస్త్రము

యోగశాస్త్రము మన ప్రాచీన ఋషులచే చెప్పబడినది మానవుడి శరీరము మనస్సు యీ రెండు సమతుల్యస్థితిలో మనప్పుడు మానవునికి సుఖము కలుగుతుంది ఈ చేష్ట యా కార్యము హితమగా, నియమముగా యున్నప్పుడు మానవుని శక్తి సంరక్షితమగుచున్నది అట్టి మానవుడు ఆత్మశక్తిని వృద్ధి చేసుకొన్నవాడు రోగములనుండి విముక్తిచెందుటయేకాక పతిభాశాలియగుచున్నాడు ఈనాడు విశ్వవ్యాపంగా యోగశాస్త్రము జనాదరణ పొందుచున్నది.

హోమియోపతి వైద్యముసారూప పొవర సిద్ధాంతము మీద ఆధారపడిన శాస్త్రం. ఈ సిద్ధాంతాన్ని తొలదొలత యదిసారించిన కీర్ అల్లోపతి వైద్యశాస్త్ర పితామహుడగు హిపోక్రేట్సుకు చెందుతుంది. కాని రెండు వందల సంవత్సరాల పూర్వం హాన్నెమాన్ మహాశయుడు శాస్త్రీయంగా ప్రయోగాత్మకంగా యీసూత్రాన్ని పరిశీలించి హోమియోపతి వైద్యాన్ని రూపొందించారు ఈ చికిత్సావిధానం రోగనిర్ణయ లక్షణాలతో పద్ధమైంది. రోగానికాక రోగికి చికిత్స చేయించడంమూలానఫలితాలుచాలచక్కగా ఉంటాయి ఈ మందులు అమోఘంగా పని చేయడమేగాక ఎన్నివందల ఏళ్లయినారోగ లక్షణాలు మారనంతవరకు పని చేస్తాయి

హోమియోవైద్యం ప్రపంచవ్యాపంగా ఉంటున్నప్పటికి, హిందూదేశంలో బాగా వ్యాప్తిలో యుండి సుమారు 15 లక్షల మంది హోమియో వైద్యులు మన దేశంలో యున్నారు మన రాష్ట్రంలో యీ వైద్య విధానాల వ్యవసను విద్య చికిత్సాపరమగు సేవ, అనుసంధానము అనుఅంశములుగా పరిగణించవచ్చును

హైదరాబాదున ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, పరంగలున అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయమున కనుబంధంగా యుంటూ కమంగా 60,20 మంది విద్యార్థుల ప్రవేశ సంఖ్య కలిగి యున్నది ఆయుర్వేద యందలి డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల 80 మంది విద్యార్థుల ప్రవేశాపకాశముతో ఆంధ్ర విశ్వ విద్యాలయమునకనుబంధమంకాపంపబడియున్నది ఈ కళాశాలలయందు శాస్త్రపారంగతులను, అనుభవిజ్ఞులనగు అధ్యాపకులచే చక్కని బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఆయుర్వేదమున శిక్షణ యివ్వబడుచున్నది అధునికి పద్ధతులపైన నడుపబడు లాంటరీ పరికరములు కలవు. ఢిగ్రీ కోర్సు కాలవ్యవధి 5 1/2సంవత్సరములు దీనికి ప్రవేశార్హత ఇంటర్మీడియటుని బయోలజికల్ సైన్సు గ్రూపుతో ఉత్తీర్ణుడయుండవలయును. గుంటూరు నందలి డాక్టర్ ఎంగా చారి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలయందు సలాభావముచేతనూ బోధనా, సౌకర్యముకల అనుపతి లేనందున ప్రస్తుతము డిగ్రీ కోర్సుయందు నడుపబడుట లేదు ఈ కళాశాలలకనుబంధంగా బోధనా విధానానికి కనువుగా ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులు హైదరాబాదులో 150 పడకలతోను, వరంగల్లున 60 పడకలతోను విజయవాడయందు 31పడకలతోను, నడుపబడుచున్నవి.

గత సంవత్సరమునుండి కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయమున ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల హైదరాబాదునందు పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించబడి నది ఈ కోర్సు వ్యవధి మూడు సంవత్సరములు. ఇది ఉస్మానియా విశ్వవిద్యాలయమునకనుబంధము కావింపబడియున్నది ఇందు ప్రవేశ సంఖ్య 10 మంది విద్యార్థులకు కలదు. ప్రతి విద్యార్థికి 200 రూపాయల నెలవారీ సహాయంగా యివ్వబడుచున్నది శిక్షణానంతరము విద్యార్థికి యండి (కాయచికిత్స) యను శాఖాధిని విశ్వవిద్యాలయమువారు ప్రదానము చేయుదురు.

హైదరాబాదున ప్రభుత్వ నిజామియా తిబ్బ కళాశాల యందు యునాని పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సులు నడుపబడుచున్నవి. దేశంలోని యునాని వైద్య కళాశాలలో యిది పెద్దది.

హైదరాబాదులోని ఆయుర్వేద కళాశాలలో చదివి తరువాత పోస్టు గ్రాడ్యుయేట్ అయిన ఒక అయుర్వేద వైద్యుడు గత సంవత్సరము అతని పరిశోధనకు కేంద్ర ప్రభుత్వము సెంటిస్టువార్డు యిచ్చి సత్కరించింది

హోమియోపతి వైద్యము శిక్షణ యిచ్చుటకై గుడవాడ యందు డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి కళాశాల హైదరాబాద్‌న అమీర్‌పేటలో పొట్టి శ్రీరాములు ప్రభుత్వ హోమియోకళాశాల అయ సూర్య ప్రభుత్వ హోమియో కళాశాలలు ఉన్నవి వీటి యందు హోమియోపతిక్ డిప్లొమా కోర్సులు 4 సంవత్సరముల వ్యవధితో నడుపబడుచున్నవి సుశిక్షితులు ఈ కళాశాలలకనుబంధంగా గుడివాడ యందు 40 పడకలతోనొకటి, హైదరాబాదున 40 పడకలతోనొకటి, 10 పడకలతో మరియొకటి హోమియోపతిక్ ఆసుపత్రులు గలవు.

హైదరాబాదునందలి ఆయుర్వేద, యునాని ఆసుపత్రులయందు బెడ్ పేషంట్ విభాగంలో ప్రతి నిత్యము 3 000 మంది రోగులు చికిత్స పొందుచున్నారు. అదేవిధముగా హోమియో ఆసుపత్రులయందు రోగుల సంఖ్య ప్రతిదినము పెరుగుతున్నది ఇవికాక తూ పాన్‌యందు 4 పడకలతో ఆయుర్వేద ఆసుపత్రి కలదు ఇదికాక రాష్ట్రమంతట వ్యాపముగా ప్రభుత్వయాజమాన్యమున 88 యునాని డిస్పెన్సరీలు, 82 ఆయుర్వేదడిస్పెన్సరీలు 18హోమియోపతిక్‌డిస్పెన్సరీలు కలవు ఇవికాక యీవిధానాలకు చెందిన 65సబ్సిడైజుడురూరల్ డిస్పెన్సరీలు. 168 నాన్‌సబ్సిడైజ్డురూరల్ డిస్పెన్సరీలు. 68 మున్సిపల్ డిస్పెన్సరీలు, 165 పంచాయత్ సమితి డిస్పెన్సరీలు, 141 గ్రాంటు-యిన్-ఎయిడ్ డిస్పెన్సరీలు. 19 గ్రాంటు-యిన్-ఎయిడ్ ఇన్స్టిట్యూషనుయునాని ఇవన్నియు ప్రజాదరణపొంది ప్రజలకందుబాటులోను చవకగా చక్కని వైద్యము పొందుటకవకాశము కలిగించు చున్నది.

ప్రభుత్వ యూనిమాన్యమున నున్న వైద్య సంస్థలకు అవసరమగు ఆయుర్వేద యునాని ఔషధము లన్నిటని ప్రభుత్వ ఆయుర్వేద యునానిఫార్మసీయందుతయారు చేసి పంపిణీ చేయడము జరుగుచున్నది ఈ కర్మాగారమున అధునాతన యంత పరికరములతో, సుశిక్షితులగు పనివాండచే శాస్త్రీయమగు ఔషధములు తయారీ కావింప బడుచున్నది ఆసుపత్రులు గాని, డిస్పెన్సరీలుగాని. మందుల కొరత వలన ఎప్పుడును కుంటుపడలేదు ప్రభుత్వ ఫార్మసీలో తయారుచేయబడిన మందులు ఎటువోట్ నూచినను సరసమైన వెలకలిగి, చక్కని గుణము కలిగి, కలిలేనిగా యున్నవి.

హైదరాబాదులో చందులాల్ బారాదరి వద్ద 11 ఎకరాల విస్తీర్ణములో ఔషధవన మున్నది ఇచ్చట ఓషధీ గుణముగల మూలికలను పెంచుచున్నారు

యోగ ప్రకృతి చికిత్సా సంస్థకు ప్రభుత్వము గాంటు యిస్తున్నది. హైదరాబాదులో అమీర్ పేటనందు చక్కని ప్రకృతి చికిత్సాలయము 100 పడకలతోను 12 కాటేజీలను యుండి ప్రజాభిమానము పొందినది. హిమాయత్ నగర్‌లో పతంజలియోగా సనయోగ విధానములో పరిశోధనచేస్తున్నది ఇదిగాక మరికొన్ని సంస్థలుకూడా గ్రాంటు పొందుతున్నాయి

ఇటీవల పరిశోధనకు ఎక్కువ ప్రాధాన్యత చూపబడుచున్నది రాష్ట్ర ప్రభుత్వ ఆయుర్వేద, యునాని ఆసుపత్రులయందు రీసెర్చి డిపార్టుమెంట్లను స్థాపించి, అమలాతము పక్షపాతము పొందు. పక్షవాతము రోగము మొదలగు వానియందు పరిశోధన కావించుచున్నది

ప్రభుత్వము యీ భారతీయ వైద్యవిధానాల అభివృద్ధి కొరకై పతి పథకాలయందును కొంత ఆర్థిక సహాయమును కేటాయించు చున్నది ప్రస్తుతపు సాలీనా బడ్జెటు ఆరోగ్యశాఖకు 21,81,87,000 కాగా యీశాఖ బడ్జెటు 1,09,17 000 ప్రస్తుతము మన రాష్ట్ర జనాభాకు యీ పెరుగుదల లెక్కలోకిరాదు. ఈ వైద్య విధానము ఖర్చు చాలా తక్కువతో ఎక్కువ మందికి సేవ చేయగలదు మన దేశ పరిస్థితికి యీ విధానమే చాలా తక్కువగా తోడ్పడగలది. మన దేశములోనే కావలసినంత ఓషధీ సంపద కలదు. దీనిని విని యోగించి భారత దేశీయ వైద్యశాల మారు మూలలనున్న ప్రజలకుపయోగపడగలదు దీనిని గమనించి దీనికి అమిత ప్రాధాన్యమిచ్చి యివ్వడు దానికంటే రెండు మూడు రెట్లు ధనాన్ని కేటాయించి అభివృద్ధిచేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైన కలదు

(ఆకాశవాణి సౌజన్యంతో)

బి. యల్. నరశింహులు

డైరెక్టర్, దేశీయ వైద్యశాల

జమ్మూ సమీపంలో కాల్పులు: ఒకరి మృతి

(జమ్మూ, సెప్టెంబర్ 15 పి టి ఐ)

ఇక్కడకు 289 కిలోమీటర్ల దూరాన కిస్‌వాడ్‌వద్ద మొన్నజరిగిన పోలీసు కాల్పులలో గాయపడినవారిలో మరి ఇద్దరు నేడు ఆసుపత్రిలో మృతిచెందారు దీనితోమృతుల సంఖ్య మూడుకు పెరిగింది

మరి ఏడుగురు ఇంకా ఆసుపత్రిలో ఉన్నారని పోలీస్ సూపరింటెండెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ చెప్పారు.

హిసెకందరీ స్కూల్ ప్రతిపత్తిని హెచ్చించి ప్రీయూనివర్సిటీ తరగతి ప్రవేశపెట్టాలని కోరుతూ పదర్శనలు జరిపిన విద్యార్థులు రెచ్చిపోవడంతో పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించారు.

కుటుంబానికి 15 కిలోల వంతున బియ్యం సరఫరాకై అభ్యర్థన

గద్వాల్, సెప్టెంబర్ 15

చౌకదుకాణాలద్వారా ఇప్పుడు సరఫరా చేస్తున్న ధాన్యం ఏమూలకూ సరిపోవడం లేదు కాబట్టి, ఒక్కొక్క కుటుంబానికి 15 కిలోలబియ్యం, ఐదుకిలోల గోధుమలు పదికిలోల జొన్నలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల ఇక్కడ ఏర్పాటుచేసిన జాతీయజనసంఘంగద్వాలమండలి సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

చౌకదుకాణదారులు ప్రజలకు సరఫరా చేయవలసిన ధాన్యాన్ని బ్లాక్‌మార్కెట్ చేయకుండా నిరోధించడానికై గట్టిచర్యలు గైకొనాలని అధికారులను కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు

మండలి అధ్యక్షుడు శ్రీఆర్ మలహారి రావు సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీ కె రాములు తదితరులు పసంగించారు.

పంచాంగం

సోమవారం— సెప్టెంబర్ 16

స్వస్తిశ్రీ శోభకృత్ సంవత్సర అదికఖాడపద అమావాస్యతిథి గం 3.16 నిలల వరకు తదుపరి నిజభాద్రపద శుక్ల పాడ్యమి రాత్రి తెల్ల వారుజామున గం. 5.06 నిలల వరకు తర్వాత విదియ ఉత్తరరాత్రి 1.29 నిలల వరకు తరాత్వ హస్త. వర్జ్యం ఉదయం గం 10.24 నిలల నుండ గం. 11.50 నిలల వరకు.

దినమంతయూ స్వర్వ పాదారణముగా అశుభము

ఉదయము కొత్త వ్యాపారముల పారంభమునకూ గృహప్రవేశములకూ శుభముకాదు

మధ్యాహ్న సాయం సమయములు కిడారంగసంబంధ విషయములకూ, బహిరంగ పత్రికలకూ శుభము కాదు

వ్యాపారరంగంలో పెండ్లి ఉత్సవములు యథాతథముగా నుండును మూసిన మూసిన రోజులు. పత్ర అనపసరి పుస్తకుల పేర్లు ధరించుట తగును.

గుంటూరు సమీపంలో యేటూరు వద్ద అడవి అడవి బైర్లు ట్యూబులు ఉత్పత్తిచేసే ఒక తర్మాగారాన్ని నెలకొల్పడం కోసం ఇటీవల లండన్‌లో ఒక ఒప్పందంజరిగింది ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ భగవాన్‌దాస్ డన్‌లప్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు

వ్యవసాయ పరిశోధనలపై ఇతోధిక వ్యయం ఆవశ్యకత

వర్ధమాన దేశాలు జాతీయాదాయంలో అర్ధశాతం ప్రత్యేకించాలని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 (పి టి ఐ)

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధించ దలచిన వర్ధమాన దేశాలు తమ జాతీయ ఉత్పత్తిలో అర్ధ శాతాన్ని వ్యవసాయ పరిశోధనా కార్యక్రమాలకై ప్రత్యేకించాలని సూచన చేశారు

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన రోమ్‌లో వచ్చే నవంబర్ 5వ తేదీనుండి జరుగనున్న పపంచ దేశాల సమావేశం పరిశీలనకోసం రూపొందించినపత్రంలో పై విధంగా సిఫార్సు చేశారు. ఆహార సమస్యపై రోమ్ సమావేశంలో చర్చిస్తారు

వ్యవసాయ పరిశోధనా కార్యక్రమాలపై సంపన్న దేశాలు ఖర్చు చేసున్న సొమ్ములో ఐదవవంతు మాత్రమే వర్ధమాన దేశాలు ఖర్చు చేసున్నవని ఆ పత్రంలో తెలియచేశారు

1970 సంవత్సరంలో వర్ధమాన దేశాలలో వ్యవసాయ పరిశోధనా కార్యక్రమాలపై ప్రభుత్వ వ్యయం 25కోట్ల 60 లక్షల డాలర్లుకాగా, సంపన్నదేశాలలో 1283కోట్ల 40లక్షల డాలర్లు ఖర్చుచేసినట్లు అమెరికా జరిపిన సర్వేలో వెల్లడైనదని పేర్కొన్నారు

వ్యవసాయ పరిశోధనకై వర్ధమాన దేశాలు తమ జాతీయ ఉత్పత్తిలో పసుంపావుశాతం మాత్రమే ఖర్చు చేస్తున్నవనీ, 1985 సంవత్సరంనాటికి ఆశించాయింపును అర్ధశాతానికి హెచ్చించకలిగితే 900కోట్ల డాలర్లు పరిశోధనా కార్యక్రమాలకు లేకూరగలవని ఆప తంలో చెప్పారు.

వ్యవసాయ పరిశోధనలపై వ్యయం హెచ్చి పు ద్వారా తగిన ఫలితాలు చేకూరుతాయి వ్యయం అతిస్వల్పంగా ఉన్నట్టయితే, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు అనుసరణ అదే స్వల్పంగా ఉంటుంది తత్ఫలితంగా ఉత్పత్తి పరిమితంగా ఉంటుంది సంపన్న దేశాలలో సాగుబడి కింద ఉన్న భూములు విస్తీర్ణం పపంచంలో వ్యవసాయ యోగ్యమైన భూముల విస్తీర్ణంలో 20 శాతం మాత్రమే. అయినప్పటికి మొత్తం ప్రపంచంలో 85 శాతం క్రిమిసంహారక మందులను, 75 శాతం రసాయనిక ఎరువులను సంపన్న దేశాలలో ఉపయోగిస్తున్నారు అని ఆ పత్రంలో వివరించారు.

మోటారుకార్ల సంఖ్య రెండున్నర రెట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

దేశంలో మోటారు వాహనాల సంఖ్య 250 శాతం పెరిగింది. 1962. మార్చిలో 7.50,000ల వాహనాలు ఉండగా 1972 మార్చిలో ఈ సంఖ్య 2 000,000దేశంలో 1970 మార్చిలో 17 లక్షల వాహనాలు. 1971 మార్చిలో 19 లక్షల వాహనాలు ఉన్నాయి

మోటారు పెడ్డ ఆటోరిక్షాలసంఖ్య 6 రెట్లు పెరిగింది 1962లో 116,000ల నుంచి ఈ సంఖ్య 1972లో 72,00.000 లకు పెరిగింది, ఇదే కాలంలో టాక్సీల సంఖ్య మూడురెట్లు, కార్లు, జీపుల సంఖ్య రెట్టింపు అయింది. 1972లో 72 000ల టాక్సీలు, 664,000ల కార్లు, జీపులు ఉన్నాయి, బస్సులసంఖ్య 97,000లకు లక్షల సంఖ్యకు 85,000లకు మాత్రమే పెరిగింది ఈ రంగ విషయంలో పెరుగుదల ఒకటిన్నర రెట్లు మాత్రమే

1972లో దేశమంతటా మోటారు వాహనాలవల్ల 97,000ల ప్రమాదాలు జరిగాయి ఈ ప్రమాదాలలో 12,000మంది మరణించారు. 70,000ల మంది గాయపడారు. ప్రమాదకారణాలలో వ్యక్తుల నిర్లక్ష్యం ప్రథమ స్థానం వహించింది.

ఆర్యసమాజ శతాబ్ది ఉత్సవాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

ఉత్తరప్రదేశ్‌లో ఆర్యసమాజ సార్వజనశతాబ్ది ఉత్సవాలు మూడు సంవత్సరాలు జరుగడానికి నిశ్చయించారు

మీరట్‌లో గత సంవత్సరం ఈ ఉత్సవాలను పారంభించారు కాన్పూర్‌లో రెండవ సంవత్సరపు ఉత్సవాలు అక్టోబరు 18 దాకా జరుగుతాయి. ఈ సమావేశాలకు ఆర్యసమాజ నాయకుడు మహాత్మా ఆనంద స్వామి అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఈ ఉత్సవాలను పారంభిస్తారు ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి జత్తి ముగింపు సమావేశంలో పాల్గొంటారు

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ, ఉపముఖ్యమంత్రి శ్రీకమలాపతి ఈ ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానాలు పంపారు

నిజామాబాద్ కిరాణా వర్తకుల హర్తాళ్

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, సెప్టెంబర్ 15

ఆహార కల్తీ నిరోధకచట్టంలోని కొన్ని నిబంధనలకు నిరసనగా, రాష్ట్రవర్తక సంఘం ఆదేశానుసారం, స్థానిక కిరాణా వర్తకులు, చిల్లర వ్యాపారులు ఈ నెల 16న హర్తాళ్ జరిపారు

"కల్తీ నిరోధక చట్టం అమలులో సంధి నున్న అవాంఛనీయ పరిస్థితుల పట్ల అమాయకులైన వర్తకులు కలిగిన గుసగుసలు తున్నారని. వాస్తవంగా కల్తీచేసేవారు దక్షిణపథదుతున్నారని దీనివల్ల కల్తీ నూనెలకి పెరగడమేతప్ప నిరోధించబడుట లేదని, వాస్తవంగా కల్తీజరిగే చోటనే నిరోధింపబడేటట్లు తగిన గట్టి చర్యలు తీసుకోవాలని కిరాణా వ్యాపారులు పభుత్వాన్ని కోరినారు

నిజామాబాదు పట్టణ కిరాణా సంఘం నాయకులు శ్రీయుతులు పాలి రాములు గుప్తా ఎమ్ గోపీకృష్ణ పాలాశి ఏలియ పత్రికా సమావేశంలో కల్తీ చేసేవారు వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాపారస్థులందరికీ విన్నవాదాలు అర్పించారు.

మారిషస్‌కు హిందీ ముద్రణా యంత్రాల బహూకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

భారత పభుత్వం మారిషస్ దీవుల పభుత్వానికి ఒకహిందీ ముద్రణాలయం కానుకగా ఇచ్చింది. ఇందుకు సంబంధించిన పత్రాలను ఈనెల 11వ తేదీన మారిషస్ రాజధాని లూయీరేవులో మారిషస్ ప్రధాని శాస్త్రాలయంలో లాంఛనంగా జరిగిన సమావేశంలో భారత హైకమీషనర్ శ్రీ కె. డి. శర్మ మారిషస్ ప్రధాని సర్ శివసాగర్ రామ్‌గులామ్‌కు సమర్పించారు. మారిషస్‌లోని హిందీ రచయితలకూ, కవులకూ హిందీలో వెలువడే పతికలకూ ఇదు మూలంగా ఎక్కువ పోత్సాహం కలుగుతుందనీ వారి అభిపాయాలు భారత దేశంలో అధిక సంఖ్యాకులు తెలుసుకోడానికి వీలు కలుగుతుందని ఈ సందర్భంగా శ్రీ కె డి శర్మ తమ పసంగంలో వివరించారు.

సర్దార్ పటేల్ కాలేజీలో సంస్కృత భాషాభివృద్ధి దినోత్సవం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15

సర్దారీపటేల్ కళాశాలలో ఇటీవల సంస్కృత భాషాభివృద్ధి దినోత్సవం జరిగినది

కళాశాల సంస్కృత విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ జి ఎస్. మేల్కోటె ముఖ్య అతిథిగా వచ్చారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ తోట ఆనందరావు సభకు అధ్యక్షత వహించారు

సంస్కృత లెక్చరర్ శ్రీ నర్సింహర్ మాట్లాడుతూ అధునిక విద్యార్థులు సంస్కృతభాష, సాహిత్యంలో పరిచయం కలిగి ఉండవలసిన అవసరం గురించి వివరించారు.

లెక్చరర్ శ్రీ తిరుమల శ్రీనివాసాచారి వందన సమర్పణ చేశారు.

మలేరియా వ్యాప్తి నిరోధానికి తక్షణ చర్యలకై సూచన

విజయవాడ, సెప్టెంబర్ 15 (పి టి ఐ)

ఈఏడాది మలేరియా వ్యాధి వ్యాపిపట పజారోగ్యశాఖకు చెందిన వివిధ సిబ్బంది సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈసిబ్బంది సంఘాలు నిన్న ఇక్కడ సమావేశమై ఈ విషయాన్ని చర్చించాయి

ఈఏడాది మలేరియా పోకిన వారి సంఖ్య రెండులక్షలకు పైగా ఉండి నట్టు నన్న అభిపాయాన్ని వ్యక్తం చేశారు.

పభుత్వం తీర్మానాదిని నిరోధించడానికి తక్షణ చర్యలు గైకొననిపక్షంలో వ్యవసాయం, పరిశమలు విద్యారంగాలతోసహా పజలరంగాలకు తీవ్ర హానివాటిల్లకలదని హెచ్చరించారు.

ఆంధ్ర పదేశ్ పజారోగ్య పజాశాఖ పరకాల సిబ్బందికి సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీమతి అన్నపూర్ణమాంబకాదేవి మాట్లాడుతూ మలేరియన్ హెల్త్ వర్కర్స్ పథకం అమలువల్ల జాతీయారోగ్యానికి ముప్పుతాటిల్ల మలేరియా, కలరా, స్మాల్పాక్సువంటి వ్యాధులతో మానవులు చేరి సంఖ్య పెరుగుతుందన్న ఆందోళన వ్యక్తంచేశారు.

అందువ్యాధుల నిర్మూలనకు విడిగా ఆరోగ్యసాయి కార్యక్రమాలను చేపట్టాలని అమ మాదిరి చూపు

ఆంధ్ర పదేశ్ ఎన్. ఆరోగ్యశాఖల సంఘం అధ్యక్షుడు శ్రీ టి జగన్నాథరావు సమావేశానికి అధ్యక్షత వహించారు

శివాజీనగర్‌లో హరిజన గిరిజన కాలనీ నివాసుల సంఘం ప్రారంభోత్సవం

సికిందరాబాద్, సెప్టెంబర్ 15

శివాజీనగర్‌లో మహాత్మాగాంధీ హరిజన గిరిజన హౌసింగ్‌కాలనీ నివాసుల సంఘానికి నగర మాజీ మేయర్ శ్రీ కె. కోండారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ పర్యావరణం అమలు జరుపుతున్న వివిధ అభివృద్ధి పథకాలను సద్వినియోగ పరచుకొని హరిజన, గిరిజన ఇతర వెనుకబడిన తరగతుల పజలు ఆరోగ్యంగా, సాంఘికంగా ఆర్థికస్థితిలోకి రావాలని అన్నారు

శాసనసభ్యుడు శ్రీ నాగం కృష్ణారావు సభకు అధ్యక్షత వహించారు

శివాజీనగర్‌లోని పర్యావరణ సభ్యాన్ని హరిజనులకు, గిరిజనులకు, ఇతర వెనుకబడిన వర్గాలవారికి ఇచ్చివేయాలని ఆయన అన్నారు.

కాలనీ నివాసుల సంఘం అధ్యక్షుడు శ్రీ గిరిరాజ కుమార్ దార్శనికత తొలుత స్వాగతోపన్యాసమిస్తూ సంఘం ఉద్దేశాలను వివరించి చెప్పారు.

సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ ఎస్. నర్సింహ వందన సమర్పణ చేశారు.

'పరిపాలన స్తంభన' ఉద్యమం వాయిదా కృష్ణయ్యకు ఛాత్రసంఘాల సమితి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 (పి టి ఐ)

వచ్చేనెల 21వ తేదీనుండి రాష్ట్ర బస్సులు తాలూ సర్వీసులను నిలిపి వేయాలని పభుత్వ కార్యాలయాలలో పనిని సంపూర్ణంగా స్థంభింప చేయాలని కోరుతూ ఇచ్చిన పిలుపును 'కొంతకాలం వరకు వాయిదా వేయాలని' విద్యార్థి భారతి సర్వ సమితికి చెందిన ఇద్దరు నాయకులు శ్రీ జయ పకాశ్ నారాయణ్‌కు నిన్న విజ్ఞప్తి చేసారు

బస్సులు రైలు నడవకపోవడం, పరిపాలన స్తంభించి పోవడంవల్ల వరదలు కరువు పాంతాల పజలకు పాణ సంకటంగా పరిణమిస్తే సహించేదమన్నదని వారు అభిపాయ పడ్డారు

సంవత్సరంపాటు విద్యాలయాలను బహిష్కరించి అసెంబ్లీ రద్దుకు పాటుపడుతున్న ఆందోళనను ఉధృతం చేయాలన్న శ్రీ జయ పకాశ్ నారాయణ అభిపాయాలతో తాను ఏకీభవించడం లేదని, అయినతో తగతంపులు చేసుకోవాలనే తాము నిర్ణయించుకున్నామని సంఘర్ష్ సమితికి చెందిన విద్యార్థి పతినిధి వరం మొత్తి సధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నిన్న ఇక్కడి ఒక మెమొరాండం సమర్పించినది

మిగతా విద్యార్థులను కూడా తమ నిర్ణయం వప్పించు కోవడానికి పయత్నం చేస్తున్నామని మెమొరాండంలో పేర్కొన్నారు.

హిందీ వికాసానికి దోహదం చేసే రీతిలో దేశీయ భాషల అభివృద్ధి

నగర సభలో ఎక్కోటి సూచన

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15

భారతీయ భాషలను సరియైన పదతిలో అభివృద్ధి పరచినట్లయితే అవి హిందీ భాషా వికాసానికి దోహదం చేస్తుందని రాష్ట్ర హైకోర్టు పధానన్యాయమూర్తి శ్రీ గోపాల రావు ఎక్కోటి అభిపాయ పడ్డారు

నగర హిందీ రచయితల సమ్మేళనానికి నిన్న ఇక్కడ పారంభోత్సవం చేసూ అయన భారతీయ భాషలు ఒక దాని నుండి మరొకటి వేరయ్యాయి వీటన్నింటినీ ఏకం చేయ వలసిన అవసరం ఏర్పడినదని అన్నారు హిందీని దేశ అధికార భాషగా పవేశపెడుతూ తర్కించిన కేంద్ర పభుత్వాన్ని ఆయన అభినందించారు హిందీ భాషను మరింత సులభం చేయాలని శ్రీ ఎక్కోటి సూచించారు

ఉస్మానియా విశ్వవి

కాశ్మీర్ అసెంబ్లీని రద్దుచేయరాదని వాజ్‌పేయి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 15

కాశ్మీర్ అసెంబ్లీని రద్దుచేయాలన్న షేక్ అబ్దుల్లా కోర్కెను కేంద్ర ప్రభుత్వం అంగీకరించరాదని పార్లమెంటులోని జనసంఘ పక్షం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి నేడు ఇక్కడ సూచించారు.

ఎన్నికలు న్యాయంగా జరగలేదని షేక్ అబ్దుల్లా ఆరోపించినందున ఎన్నికలు జరపడానికి మనం అంగీకరించే పరాయి దేశాల మధ్య మనం నవ్వులపాలు కావలసి వస్తుందని ఆయన ఇక్కడొక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ హెచ్చరించారు. కాశ్మీర్ అసెంబ్లీని రద్దుచేయడానికి ఒప్పుకుంటే అంతర్జాతీయ రంగంపై దాని ప్రభావం పడుతుంది. ఐక్యరాజ్యసమితిలో మనస్థానం బలహీనమవుతుంది. ఎన్నికలు న్యాయంగా జరగలేదన్న అబ్దుల్లా ఆరోపణను మనం ఒప్పుకొన్నట్లవుతుంది అని ఆయనఅన్నారు. బీహార్ అసెంబ్లీని రద్దు చేయాలనే వాదన సరైనది కానప్పుడు కాశ్మీర్ అసెంబ్లీని రద్దు చేయాలనే వాదన ఎలా సమంజసమవుతుందని ఆయన అన్నారు.

హోమ్ మంత్రికిబదులు మన విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లాతో చర్చలు జరపడం మౌలికంగా తప్పు అని శ్రీ వాజ్‌పేయి ఆరోపించారు. షేక్ అబ్దుల్లాకు తప్పుడు ప్రతిపత్తి ఇస్తున్నారని ఆయన అన్నారు. షేక్ అబ్దుల్లాను తాము శంకిస్తున్నామని, జమ్మూ-కాశ్మీర్‌కు ఆయన ఎన్నికైన ప్రతినిధి కానీ శ్రీ వాజ్‌పేయి అన్నారు.

అర్ధాంతర ఎన్నికలకు జనసంఘం శాఖల సన్నద్ధత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 15

లోక్‌సభకు అర్ధాంతర ఎన్నికలుజరగవచ్చు గనుక అందుకు సిద్ధపడ ఉండాలని భారతీయ జనసంఘం పార్టీ శాఖలను హెచ్చరించింది

జనసంఘం పార్టీ మేనేజింగ్ పార్టీ నాయకుడు శ్రీ వాజపాయితోపాటు నేడు ప్రతిపత్తి గోష్ఠిలో మాటాడిన జనసంఘ అధ్యక్షుడు శ్రీ అద్వానీ ఈ విషయం చెప్పారు

శ్రీ వాజపాయి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మనదేశం అణుశక్తిని అభివృద్ధి పరచడంపై ఎటువంటి ఆంక్షలు విధించడాన్ని అంగీకరించరాదనీ మన దేశం వీలైనంత త్వరగా అణ్వస్త్ర శక్తిని సంపాదించుకోవాలని ఆయన సూచించారు

విన్యాసాన్ని విషయంలో జనసంఘ వైఖరి మారలేదని ఆయన అన్నారు.

ప్రగతి యువజన సంఘం కార్యవర్గం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

బాదర్‌మాల్ పాంతం పగతి యువజన సంఘం కార్యవర్గానికి ఈ కిందివారు ఎన్నికయ్యారు

అధ్యక్షుడు శ్రీ పి వీరకరుణాకరగౌడ్ ఉపాధ్యక్షుడు శ్రీ టి రాజగోపాలాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్ సుభాష్ అరనెబర్స్; శ్రీ బి శివశంకర్. కె అనంతయ్య కోశాధికారి; శ్రీ పి.నారాయణ శాస్త్రి ఆటల కార్యదర్శి శ్రీ డి మల్లేశ్ యాదవ్. సాంస్కృతిక కార్యదర్శి శ్రీ ఎమ్ హరిదాసు

రుద్రూరు గజానన మండలి

రుద్రూరు, సెప్టెంబర్ 15

బోధన్ తాలూకాలోని రుద్రూరు (పేట) గ్రామంలో ఇటీవల శ్రీ గజానన మండలి సర్వాసభ్య సమావేశం జరిగినది ఇందు ఈదిగువ కార్యవర్గ సభ్యులు ఎన్నిక అయినారు. ఎన్నిక తదుపరి వినాయక ఉత్సవ ఏర్పాట్లు గురించి చర్చించారు

అధ్యక్షులు: శ్రీ కిష్టయ్య. గంగారాం, ఉపాధ్యక్షులు: కె. మారుతిరావు, కార్యదర్శి: వంశారి దార్కొండ

కాలేయం మీద త్రాగుడు ప్రభావం

వాషింగ్టన్, సెప్టెంబర్ 15

సారాయి ఇతర మత్తు పానీయాలు సేవించటం. సరైనతిండి తినకపోవటంవల్ల కిరోసిన్ వంటి కాలేయ సంబంధమైన వ్యాధులు వస్తుంటాయని ఇంతవరకు అనుకోవటం జరుగుతున్నది. ఇది నిజం కాదనీ మంచిఆహారం భుజిస్తున్నప్పటికీ తాగుడు అధికంగా ఉన్నవారికి ఈ వ్యాధులు వస్తుంటాయని న్యూయార్క్‌లోని హాస్పిటల్ సినాయ్ ఆస్పత్రి పరిశోధకులు తెలిపారు వీరు కొందముచ్చులపై పరిశోధనలు జరిపారు

బలమైన ఆహారం తీసుకొంటున్నప్పటికీ తాగుడువల్ల కలిగే దుష్ఫలితాలను నివారించటం సాధ్యం కాదని డాక్టర్ బార్జెస్ "లిబెర్" డాక్టర్ ఇమాన్యూల్ రూబిన్ చెప్పారు

ఈ డాక్టర్లు 2వేకొందముచ్చులపై పరిశోధన జరిపారు. పదమూడు కొందముచ్చులకు పారాయితో కూడిన మంచి దవపదార్థపు ఆహారం పెట్టారు మిగతా పదమూడు కొందముచ్చులకు పారాయిలేని ఆహారం పెట్టారు పారాయితో ఆహారం పెట్టినవారికి లివర్ వ్యాధులు రాగా పారాయి లేని ఆహారం తిన్న కొందముచ్చులు బాగా ఆరోగ్యంగా ఉన్నాయట.

కొందముచ్చులకు వచ్చిన ఈ లివర్ వ్యాధులు మనుషులకువచ్చే కాలేయపు వ్యాధి లాగానే ఉన్నదని ఈ డాక్టరు చెప్పారు.

నగరంలో నేడు

కోటి అలికాలోని పభుత్వోన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి శ్రీ హృదయనాథ్ సింగ్ ఉదయం 10-30గంటలకు పారితోషికం చేసారు. విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు కతిజాబేగంముఖ్యఅతిథిగాపాల్గొంటారు రజాహుసేన్ అజాద్ అధ్యక్షత వహిస్తారు

ఉస్మానియా ఎం. బి. బి. ఎస్. పరీక్షా ఫలితాలు

HYDERABAD, Sept. 15.

Following is the list of candidates who have passed the M.B.B.S. (Final) examination conducted by the Osmania University:

FIRST DIVISION IN ORDER OF MERIT

Roll No. 754 Kamlesh Kumari Grover, 799 Pokala Venkatajaganatha Anjaneya Naga Prasad Rao and 599 P. Arun Kumar.

SECOND DIVISION

Roll Nos. 303 07 08 11 12 13 14 19 20 21 22 23 24 28 29 30 31 38 40 41 42 44 45 46 51 52 53 54 55 56 57 58 59 60 61 62 69 72 74 75 77 80 81 82 91 95 96 97 99.
400 01 04 05 08 10 12 14 19 22 23 29 31 32 33 34 37 38 44 45 48 50 60 62 63 64 65 66 67 68 69 70 72 73 74 75.
502 04 05 08 14 20 21 22 24 25 27 28 29 30 31 32 35 37 39 40 41 42 43 45 49 50 52 53 69 70 71 72 73 75 76 80 81 82 83 93 94 95 96.
606 07 08 09 10 11 12 13 19 21 22 23 35 39 40 41 42 43 44 46 49 50 51 52 53 56 66 67.
702 03 04 05 09 10 11 12 13 24 25 28 29 34 36 38 39 40 41 42 43 45 46 47 48 50 53 56 57 62 64 69 70 71 74 75 81 83 84 85 86 88 89 91 92 94 95 96 97 98.
801 06 07 08 09 10 11 12 13 15 16 17 18 20 21 22 23 24 25 27 28 29 31 33 34 35 36 38 39 40 41 44 46 49 51 52 54 55 56 57 58 60 62 63 64 65.

PASSED IN GROUP(S)

Roll No: 301 3, 302 1, 3, 304 3, 305 3, 4, 306 3, 309 1, 315 4, 317 3, 4, 318 2, 4, 325 2, 3, 326 4, 327 2, 3, 333 3, 4, 334 3, 335 4, 336 2, 337 3, 339 2, 343 1, 3, 347 4, 348 4, 349 1, 4, 350 3, 4, 365 2, 4, 366 3, 4, 367 4, 368 4, 370 2, 378 2, 3, 379 2, 3, 383 2, 3, 386 4, 387 2, 4, 388 3, 4, 390 4, 392 3, 393 1, 394 1, 3, 402 1, 4, 403 4, 406 1, 407 1, 3, 409 1, 3, 411 1, 2, 416 1, 3, 418 4, 420 4, 421 1, 2, 425 3, 4, 426 4, 427 3, 428 2, 3, 430 1, 3, 436 3, 439 1, 3, 440 2, 3, 443 2, 3, 446 1, 4, 447 1, 4, 449 2, 451 1, 3, 452 1, 3, 455 4, 457 4, 459 1, 461 3, 471 4, 503 3, 506 1, 3, 507 1, 3, 509 1, 3, 510 1, 3, 511 1, 3, 515 1, 516 3, 517 3, 518 3, 519 3, 523 3, 526 2, 3, 4, 534 1, 536 2, 4, 544 1, 3, 546 1, 547 1, 3, 551 4, 556 1, 559 1, 3, 560 1, 3, 561 1, 562 1, 3, 563 1, 3, 567 1, 2, 4, 568 1, 4, 574 2, 577 1, 2, 579 1, 3, 584 2, 585 1, 3, 586 3, 589 3, 591 3, 4, 592 1, 598 1, 4, 603 1, 4, 604 1, 3, 605 1, 614 2, 3, 616 3, 617 2, 618 3, 4, 620 3, 624 2, 3, 625 3, 626 3, 627 3, 628 1, 3, 631 2, 3, 4, 632 4, 633 4, 634 2, 4, 636 1, 4, 637 4, 638 3, 4, 645 1, 2, 648 4, 655 3, 657 1, 658 1, 2, 659 1, 3, 660 1, 3, 661 3, 665 4, 668 2, 3, 669 1, 3, 670 1, 3, 701 1, 3, 706 3, 4, 708 3, 715 1, 716 1, 3, 718 3, 719 1, 3, 720 1, 2, 722 1, 723 1, 726 2, 4, 731 2, 3, 732 1, 3, 733 1, 3, 735 1, 2, 737 3, 4, 744 3, 4, 749 1, 3, 751 1, 3, 4, 755 1, 759 1, 3, 4, 760 2, 761 4, 763 1, 3, 765 1, 768 2, 3, 772 2, 773 1, 3, 777 1, 3, 778 3, 4, 779 3, 4, 780 2, 3, 4, 787 1, 3, 790 3, 793 4, 800 2, 3, 803 4, 804 3, 4, 805 1, 814 1, 3, 819 1, 2, 830 2, 3, 832 3, 843 4, 845 3, 847 4, 848 4, 850 1, 3, 859 1, 2, 861 2, 3, 4, 866 1, 3, 867 4.



భారత రైల్వేల పరిశోధనా విభాగం డైరెక్టరీ జనరల్ శ్రీ టి. వి జోసెఫ్ శనివారంనాడు రైల్వేనిలయంలో జరిగిన పర్మనెంట్ వే ఇంజనీర్ల సదస్సులో ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం.

శక్తి:పద్ధతులు. అభివృద్ధివిధానాలు

మానవ చరిత్ర ప్రపంచంలోని వివిధ నాగరికతల చరిత్ర సమాజం శక్తిపై ఎంతో ఆధారపడి ఉంది.

అభివృద్ధిచెందిన సమాజంలో ఇంధనం, లేదా శక్తి సరఫరా ఏమాత్రం ఆగిపోయినా ఆర్థిక కార్యకలాపాలు సంభవించిపోతాయి ఈ మధ్య ఏర్పడిన ఇంధనం సంక్షోభం మనం శక్తిపై ఎంతగా ఆధారపడిఉన్నామో తెలిపేందుకు చక్కని ఉదాహరణ

శక్తి-ఆర్థిక ప్రగతికి సాధనం

నేడు ఏ దేశంలోనైనాసరే శక్తి సరఫరా పెరగకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యంకాదు గనుక శక్తి సరఫరా తగ్గడంవల్ల నాగరికత క్షీణత. ప్రజల జీవన ప్రమాణాల క్షీణత సంభవించిన సందర్భాలు ఉన్నాయి.

ఆధునిక ప్రపంచంలో బాలామరకు బొగ్గు, చమురు, సహజవాయువుల నుంచి శక్తిని ఉత్పత్తి చేస్తున్నారు

బొగ్గు మనకుఉన్న అతిముఖ్యమైన ఇంధనం. భారతదేశంలో, భూగర్భంలో దాదాపు 68 లక్షల కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అంచనా, ప్రస్తుతం సాలుకు 7 కోట్ల టన్నులబొగ్గు ఉత్పత్తి అవుతున్నది. ఈ ఉత్పత్తిని 1978-79 నాటికి 18 కోటి 60 లక్షల టన్నులకు పెంచాలని ప్రతిపాదించబడింది. రైల్వేలు, విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ వస్త్ర పరిశ్రమలు, కాగితం పరిశ్రమలు బొగ్గును ఎక్కువగా వినియోగించుకొంటున్నాయి

మనకు సుమారు 18 కోట్ల టన్నుల చమురు నిల్వలు ఉన్నాయని అంచనా, సంవత్సరానికి సుమారు 2 కోటి 80 లక్షల టన్నుల చమురును వినియోగించు కొంటున్నాము. రోజురవాణాకు, ఎరువుల ఉత్పత్తికి, ఇంధనంగా గృహాలలో వాడకానికి, పరిశ్రమలలో వేడిచేయడానికి చమురు ఎక్కువగా వినియోగించుకోబడుతున్నది. ప్రస్తుతం సాలుకు 60 లక్షల టన్నుల చమురు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. కొరతను దిగుమతులద్వారా పూరించటం జరుగుతున్నది. మనకు 18 లక్షల 60 వేల చ మీటర్ల సహజవాయువు నిల్వలు ఉన్నాయి సహజవాయువు ముఖ్యంగా పరిశ్రమలలో, గృహాలలో వేడిచేయటానికి స్వల్పంగా ఉపయోగించబడుతున్నది.

బొగ్గు పరిశ్రమకాలంలో ఈ వనరుల ఉత్పత్తిని అంతగా పెంచటం సాధ్యం కాదు.

ప్రస్తుతం సాలుకు 9,000 మెగావాట్ల జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. 1978-79 నాటికి ఈ ఉత్పత్తిని 16,000 మెగావాట్లకు పెంచాలని ప్రతిపాదించబడింది. జల విద్యుచ్ఛక్తి ముఖ్యంగా నీటిపారుదల అవసరాలకొరకు వినియోగించు కొంటున్నారు

ప్రస్తుతం దేశానికి 600 మెగావాట్ల అణుశక్తి ఉత్పత్తిచేసే బాటలుఉండి. ఐదవ ప్రణాళికాకాలంలో ఇది 1,000 మెగావాట్లకు పెంచబడుతుంది.

వాణిజ్యపరంగాని ఇంధనాలలో అవుపేడ, వంటచెరకు-ముఖ్యమైనవి ఇవి ఎక్కువగా గ్రామీణప్రాంతాలలో, గృహవసరాలకు ఉపయోగించబడుతున్నాయి.

సౌరశక్తి, భూమి, వాయువు మొదలగు వాటినుంచి లభించే శక్తి ప్రస్తుతం పరిమితమైనది వచ్చే 5-10 సంవత్సరాల కాలంలో ఈ శక్తి లభ్యత అంతగా పెరిగే అవకాశం లేదు

ఇంధన సంక్షోభాన్ని సౌరశక్తి దీర్ఘకాల ప్రాతిపదికపై పరిష్కరించే అవకాశాలు ఉన్నాయి. అయితే పెద్ద ఎత్తున వాణిజ్య ప్రాతిపదికపై ఈ శక్తి లభ్యతను సాధ్యంచేసేందుకు ఎంతో పరిశోధనాభివృద్ధి అభివృద్ధి కృషి జరగవలసి ఉంది.

ప్రస్తుత పద్ధతులు

ప్రస్తుతం మనదేశంలో శక్తి గృహాలలో, షెడ్‌లలో, రాకపోకలలో విద్యుత్ కేంద్రాలలో వివిధ వనరులనుంచి ఉత్పత్తి చేయబడుతున్నది వాణిజ్య ఇంధనాల సరఫరాను బాలామరకు ప్రభుత్వ సంస్థలు పెద్ద సంస్థలు చేపట్టాయి

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు విద్యుచ్ఛక్తి ఉత్పాదన, సరఫరాలనుసమన్వయపరిస్తున్నాయి వినియోగించబడే మొత్తం శక్తిలో విద్యుచ్ఛక్తి శాతం త్వరితగతిన పెరుగుతున్నది ప్రస్తుతం ఇది 20 శాతంఉంది ఈ శతాబ్దం అంతానికి ఇది 30 శాతానికి పెరగవచ్చును

మన ప్రజల జీవనాన్ని మరుగు పరచేందుకై మనం భవిష్యత్తులో ఎక్కువ శక్తిని ఉత్పత్తి చేసి, వినియోగించుకోవలసి ఉంటుంది పట్టణ పాంతాలు పెద్ద ఎత్తున శక్తిని వినియోగించుకొంటున్నాయి

ఆదాయం, సంపద పంపిణీలలో శక్తి పంపిణీకూడా పజ్ఞజ్ఞాపాలకు అనుకూలంగా ఉంది. భవిష్యత్తులో అభివృద్ధికి సామాజిక సమానత్వానికి దోహదం చేసేందుకు శక్తి విధానం శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడవచ్చును

చమురు సంక్షోభం, అణ్వాలు ఏర్పడిన దరం పెరుగుదల మన సామాజిక లక్ష్యాల దృష్ట్యా మనశక్తి విధానాన్ని సమీక్షించేలా ఒత్తిడి చేస్తున్నది

సామాజిక లక్ష్యాల ఎంపిక

సాంకేతిక పరిజ్ఞానం, ఒక ఇంధనానికి బదులుగా మరొక ఇంధనం వినియోగం, దరనిర్ణయం, శక్తి కేటాయింపు ఇవి మనకు అందుబాటులో ఉన్న విధానాలు

మనదేశంలో సామాజిక లక్ష్యాల ఎంపిక రాజకీయ పరికీయలాగా పరిస్థితుల ప్రాబల్యంవల్ల కూడా ఈ ఎంపిక జరగవచ్చును

శక్తికి సంబంధించిన ప్రణాళికకు సాంఘిక ప్రాధాన్యతలకు సంబంధం ఉంది ఉదాహరణకు పల్లెకు విద్యుత్ సరఫరాలో వ్యక్తిగత సౌఖ్యానికి సంబంధించినవి ఉంటాయి

ప్రణాళికా రూపకల్పన

సమాజస్థాయిలో ఈ ప్రాధాన్యతలు తాత్కాలికం. ప్రత్యామ్నాయ సాంకేతిక పద్ధతులు ఇంధనం యొక్క ప్రత్యామ్నాయ ఉపయోగాలు, స్థలం ఎంపిక మొదలగు వాటికి సంబంధించినవి ఉంటాయి

మనదేశంలో శక్తి వనరులు, పాంతీయ పంపిణీ పరోక్ష ముఖ్యమైనఅంశం. సమతుల వాంతీయ అభివృద్ధి విధానం ప్రకారం శక్తి ఉత్పాదక కేంద్రాలను వివిధ పాంతాలలో సమానమైన విధంగా నెలకొల్పవలసి ఉంటుంది

ఇంధనం వనరుల పంపిణీ అసమానత వల్లనే పశ్చిమ ఆసియా మరి చమురు సంక్షోభం తలెత్తింది

శక్తి సంబంధించిన సమస్యలను దీర్ఘకాల ప్రాతిపదికపై మాత్రమే పరిష్కరించటం సాధ్యమనేవిషయాని శక్తికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించేటప్పుడు గుర్తుంచుకోవాలి వ్యక్తిగత జీవన పద్ధతులకు అనుగుణంగానే శక్తి వినియోగం జరుగుతుంది ఈ పద్ధతులను మార్చటానికి దీర్ఘకాలం పడుతుంది అంతేగాక మనదేశంలో విద్యుత్ కేంద్రాల నిర్మాణం పూర్తి అయ్యేందుకు 7 నుంచి 12 సంవత్సరాల వరకు పడుతుంది

సాంఘిక ప్రాధాన్యతలు

భారతదేశంలో శక్తికి సంబంధించిన ప్రణాళిక రూపకల్పన అంటే రాలవరకు ఆర్థికకారణాలను దృష్టిలో ఉంచుకొని లభిస్తున్న సాంకేతిక పద్ధతులు గల ప్రాజెక్టులు ఎంపిక అనే అర్థం

ప్రస్తుతం మనం దేశంలోని విద్యుత్ కేంద్రాలు పాటవంలో 85 శాతం మేరకు మాత్రమే పనిచేస్తున్నాయి. విద్యుత్ ప్రసార నష్టాలుకూడా కలిపితే ఈ కేంద్రాల సామర్థ్యం ఇంకా తగ్గిపోతుంది

విద్యుత్ వ్యవస్థ పత్యామ్నాయాల అంచనాకు ప్రస్తుతం వాడుకలోఉన్నవ్యయ లాభ సమీక్షా పద్ధతులు పనికిరావు. ఈ పద్ధతులు ధనరూపంగా ఖర్చు, లాభాలను మాత్రమే పరిగణనలోనికి తీసుకొంటాయి కానీ, సామాజిక పయోజనాలను పరిగణనలోనికి తీసుకోవు అంతేగాక ఎవరు వెలిస్తారు ఎవరు ప్రయోజనం పొందుతారు అనే ప్రశ్నలకు ఈ పద్ధతులవల్ల సంతృప్తికరమైన సమాధానాలు లభించవు

ప్రత్యామ్నాయ వనరులు

ప్రపంచంలోని వనరులు పరిమితమైనవి విపరీతంగా పెరుగుతున్న ఇంధన వినియోగం ఎంతోకాలం సాగదు రానున్ని 50 నుంచి 100 సంవత్సరాల కాలంలో ప్రపంచంలో ఇంధనాలు మిగిలి ఉండకపోవచ్చును. అందుకే మన వనరులను నిలువ చేసుకొనటం, తరగిపోని వనరుల నుంచి శక్తి ఉత్పత్తికి ప్రత్యామ్నాయ పద్ధతులను అభివృద్ధిచేయటం అవసరం చేయవలసిఉంది సౌరశక్తి ఏకీకృత పద్ధతుల ద్వారా అది సాధ్యం కావచ్చును.

నూతన సాంకేతిక పద్ధతులు

నాసరకం బొగ్గు వాడకంవలన విద్యుత్ ప్రసారం సరిగా జరగకపోవడంవల్లనంతోనష్టంవస్తున్నందున ఈ సమస్యను పరిష్కరించేందుకై పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను సాధ్యమైనంత త్వరగా పారంభించటం అవసరం

విద్యుచ్ఛక్తి వినియోగంలో మన విద్యుత్ పరికరాల సామర్థ్యం ఎంతో తక్కువగా ఉంది మరింత సమర్థవంతంగా విద్యుచ్ఛక్తిని వినియోగించుకొనేలా వీటిని మెరుగుపరచవలసి ఉంటుంది ఇవేవి గాక ఇంధనాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవేలా పారిశ్రామిక యంత్రాలను కూడా మెరుగు పరచవచ్చు

సౌరశక్తిని, వికేంద్రీకృత సాంకేతిక పద్ధతులను అభివృద్ధి చేయటం అతిముఖ్యమైన పనులు కావచ్చును పెద్ద ఎత్తున సౌరశక్తి ఉత్పాదనకు ఎంతో భూమి, నూతన నిలువ పద్ధతులు అవసరం అయితే.

గ్రామీణ పాంతాలలో వ్యవసాయసంబంధమైన చెత్తను ఎరువులుగా, ఇంధనంగా మార్చటంలో, ధాన్యం, పశుగ్రాసం నిలువ చేయటంలో ఈ శక్తి ఎంతో ఉపయోగకరంగా ఉండవచ్చును పట్టణ పాంతాలలో గృహాలను వెలిచేయటానికి వెలుతురుకు ఈ శక్తి ఉపయోగపడవచ్చును.

ఆత్మకూరు వెంకటేశ్వర దేవాలయ ధర్మకర్తల సంఘం

ఆత్మకూరు సెప్టెంబర్ 16

స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలుగా ఈ కిందివారు నియమితులయ్యారు

శ్రీయుతులు సి. సి రామస్వామి ఎస్. రమణారెడ్డి, టి స్వామిరెడ్డి వి గంగాధర గౌడ్ ఎస్. శివయ్యశెట్టి, వేములబాలస్వామి శెట్టి జి. కిష్టప్ప

ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 15 (రాయిటర్)

ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికమాంద్యం సంభవించే అవకాశం లేకపోలేదని సంపన్నదేశాల ఆర్థిక నిపుణులు భావిస్తున్నట్టు అంతర్జాతీయ ద్రవ్యనిధి నేడు హెచ్చరిక చేసింది.

ప్రపంచంలోని వివిధ దేశాల కరెన్సీ మార్కెట్లను సమన్వయ పరచే అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక నివేదికలో ఈ హెచ్చరిక ఉన్నది

ఆ నివేదిక 40శాతం మేరకు చమురు ధరల పెరుగుదల, ఉత్పత్తి తగ్గుదలను పేర్కొన్నది

ఇనిషిఎటివగని పన్నులు సమకూడినందువల్ల, అంతర్జాతీయ సహకారం మునుపెన్నడూలేనంతగా నేడుఅవశ్యకమైనదని నివేదిక పేర్కొన్నది.

అటువంటి సహకారం, కరెన్సీమారకపు రేట్ల తగింపు, వాణిజ్యానికి పరిమితుల విధింపు జరగకపోతే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం తప్పక పోవచ్చునని ఆ నివేదిక హెచ్చరించింది.

దొగ్గుడూరు కుటుంబ నియంత్రణ కేంద్రానికి కొత్త భవనం

రాకినాడ, సెప్టెంబర్ 15 (పి. టి. ఐ.)

దొగ్గుడూరు గ్రామంలో నిర్మించిన గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్ర భవనానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. రాష్ట్ర విధాన పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి సిబ్బందికి వసతి గృహాలకు పారంభోత్సవం చేసారు వెద్యాధికారుల వసతి గృహాలకు సహకారశాఖ మంత్రి శ్రీపత్తిన సుబ్బారావు పారంభోత్సవం చేసారు

జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ అర్. తిరుపతిరావు అధ్యక్షత వహించారు

కరీంనగర్‌లో వినోబా జన్మదినోత్సవం

కరీంనగర్, సెప్టెంబర్ 15

కరీంనగర్ జిల్లా సర్వోదయ మండలి అధ్యర్యాన ఆచార్య వినోబాభావే జన్మదినోత్సవాలు ఇటీవల ఇక్కడ జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు శ్రీ జె. తుక్కారావు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యుడు శ్రీ జె దామోదరరావు గోష్ఠిని పారంభించారు శ్రీయుతులు పెంబాల పాపయ్య అబుల్‌బారిపాషాఖాన్ ఉన్నవ రామమోహనరావు, ఎస్. సత్యనారాయణ, కరీంనగర్ జె. మల్లారెడ్డి, డి. కన్నయ్య, బి. వెంకటరామారావు చీపురు జగన్నాథరావు తదితరులు వినోబా జీవితంపై ప్రసంగించారు

శ్రీపిపిలేశ్వర హనుమాన్ మందిర నిర్వహణ సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

చార్‌మినార్‌కు సమీపంలోగల శ్రీపిపిలేశ్వర హనుమాన్ మందిర నిర్వహణ సంఘం కార్యవర్గానికి ఈ కిందివారు ఎన్నికయ్యారు

అధ్యక్షుడు శ్రీ టి ఇందర్ సింగ్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు రాంప్రసాద్ బజాజ్. రాంగోపాలదాస్ దారక్, కార్యదర్శి శ్రీ ఎమ్ బలరామ్, సంయుక్తకార్యదర్శి శ్రీ సత్యనారాయణ బజాజ్, కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ బి గండయ్య, కోశాధికారి శ్రీ ఎమ్ బుచ్చయ్య.

భూగర్భజలపరిశోధకులు

పాతాళగంగకల పదేశములనుకని పెద్ద వాటిలోతు, వ్యవసాయమునకు సరిపడు జలధారము చెప్పగలరు కొత్తబావులు, గొట్టపు బావులు తవ్వుటకు ముందర వీరిని సంప్రదించండి

ఎన్. పి పేమచందరావు వి.ఎస్‌సి, వాటర్ డౌజెనర్, కేర్ కల్చి పింటింగ్ పెన్. 3-6 476. హిమాయత్‌నగర్ హైదరాబాద్-29 ఫోన్: 61922.

(అర్.5496)

ఎల్లప్పుడూ కోతి ® ఇంటిమేట్ సెంట్
కోతి ® ఇంటిమేట్ (స్పే పర్‌ఫ్యూమ్) (నమ్మకమైనది)
కాసార్ పర్‌ఫ్యూమర్స్
జామా మసీద్ బొంబాయి-400002
ఏజెంట్: తోషాన్
3-4-3 రెజిమెంటల్ బజార్, 3rd ఫ్లోర్, కైట్-బిల్డింగ్, సికింద్రాబాద్-3 (ఎ.పి.)

సీతాఫలమండి స్కూలు అభివృద్ధి కమిటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15

సీతాఫలమండి పభుత్వ బాలుర ద్వితీయ పాథమిక పాఠశాల విద్యార్థుల పోషకుల సమావేశం నేడు నామాలగుండు ఉప్పర బస్తీలోని ఈపాఠశాల ఆవరణలో శ్రీ పి. ఎన్. స్వామి అధ్యక్షతన జరిగింది దిగువ పేర్కొన్న వారితో పాఠశాల అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు

శ్రీ సి. నరసింహా అధ్యక్షులు శ్రీ ఎం అంగయ్య ఉపాధ్యక్షులు శ్రీ వెంకటస్వామి (ప్రధానోపాధ్యాయులు) ప్రధాన కార్యదర్శి, శ్రీ ఆర్. శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శి: శ్రీ బి. మధుసూదన్ సంయుక్త కార్యదర్శి శ్రీఎం ఎస్. కృష్ణారావు కోశాధిపతి

శ్రీయుతులు మాధవరావు ఏ శంకర్ ఎం. యాదగిరి ఆచార్య, ఎన్ యాదగిరి వీరభద్రయ్య కార్యవర్గ సభ్యులు

శ్రీపి ఎన్ స్వామి సలహాదారు

వేములవాడ ట్రస్టు బోర్డు చైర్మన్‌పై ఆరోపణలు

హైదరాబాద్, సెప్టెంబర్ 15

వేములవాడ దేవస్థానం ఉప్పుబోర్డు చైర్మన్ అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ వేములవాడకు చెందిన కొందరు పౌరులు సమర్పించిన మెమొరాండమును పరిశీలించి తగు చర్య గైకొంటానని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు హామీ ఇచ్చినట్లు తెలిసినది

దేవస్థానంస్థలాన్ని అనుకొని చైర్మన్ అల్లునికి చెందిన ఒక సినిమా థియేటర్‌కు దేవస్థానం నిధులతో ప్రహరిగోడ నిర్మించి పెట్టారనీ దేవస్థానం స్థలంలో కొంత భాగాన్ని సినిమా థియేటర్ ఆవరణలో కలుపుకున్నారనీ ఈమెమొరాండంలో అలో పించారు

ఈ మెమొరాండంలో ఇంకా పెక్కు ఆరోపణలు ఉన్నాయి

చైర్మన్ పదవినుండి వైదొలగేట్టుచేసి న్యాయంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తే ఈ ఆరోపణలన్ని రుజువు చేస్తామని వేములవాడ పౌరుల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రికి స్పష్టం చేసినట్లు ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ పురాణరామచంద్ర తెలియజేసారు.

శ్రీ జి వి ఆర్ సుధాకర్‌రావు. శ్రీ జి. పుల్లయ్య, శ్రీ ఎన్. హరి. శ్రీ పి చంద్రమోళి. శ్రీ వి. వెంకటరావుకూడా ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

సికింద్రాబాద్ శ్రీరామ మహిళా సంఘం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15

శ్రీరామ మహిళా సంఘం కార్యవర్గ సభ్యులుగా దిగువ పేర్కొన్న వారు ఎన్నికయినారు

ఎన్ ఎ మంగమ్మ అధ్యక్షులు, జి. సుభద్ర ఉపాధ్యక్షులు, అర్. సక్కుబాయి (ప్రధానకార్యదర్శి. ఆర్. రమాదేవిసహాయ కార్యదర్శి, సి నాగేశ్వరి కోశాధికారి సి లక్ష్మి సలహాదారు.

సంఘం అభివృద్ధికొరకు దేవలవాడి గార్డనులో ఏనాయకదవితినాడు పూజలు భజన జరుగుతాయి.

దండేకర్-షాలేమాడర్న్ రబ్బరు రోల్ షెల్లరు
ప్రదర్శన
జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి రైసుమిల్లు కరీంనగర్‌లో
17-9-74 న
ఉదయం సందర్భంగా అభ్యుదయ ఉద్యోగస్తులైన రైసు మిలర్లందరకు మా హృదయ పూర్వక ఆహ్వానము
జి జి దండేకర్ మెషిన్‌వర్క్స్ భివండి, థాణా జిల్లా
ఏజంట్లు: నేషనల్ ఇంజనీరింగు కంపెని మద్రాసు) ప్రై.లి.
1-8 రాష్ట్రపతిరోడ్డు,

హ్యూమనిటేరియన్ సంస్థ సంస్కృత తరగతుల వార్షికోత్సవం

సికిందరాబాద్, సెప్టెంబర్ 15

సికిందరాబాద్‌లోని హ్యూమనిటేరియన్ కోచింగు ఇనిస్టిట్యూట్, అధ్వర్యాన నిర్వహింపబడుతున్న ఉచిత సంస్కృత లోదనా తరగతుల రెండవ వార్షికోత్సవం గళాసీగూడలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల పాఠశాల ఆవరణలో ఇటీవల జరిగినది.

నిజాంకాలేజి సంస్కృత లెక్చరర్ శ్రీమతి కె. కమల ముఖ్యఅతిథిగా వచ్చారు ఆమె తమ ఉపన్యాసంలో సంస్కృత నాటక ప్రక్రియలను నిశితీకరించి మన భారతదేశ వివిధ భాషలలోని నాటక పద్ధతులను సంస్కృత నాటక పద్ధతులను అనుసరించుచున్నవని అన్నారు తాత్పర్యం విరచితమైన అభిజ్ఞాన శాకుంతల గురించి ఉపన్యసిస్తూ అందలి విదూషక పాత్రను అతి చమత్కారంగా సభికులకు వివరించారు, నాటకాలలో విదూషకుని పాత్ర విశేషతను పేర్కొని నాయికి నాయకుల యొక్క వేగమనమునకు యోతో అవశ్యకమని వక్కాణించారు

హ్యూమనిటేరియన్ కోచింగు ఇనిస్టిట్యూట్ సంస్కృత తరగతుల అధ్యాపకుడు శ్రీ పమోద్‌గణేష్ లాలీ సభికులకు అతిథులను పరిచయం చేశారు.

ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్ లోకేశ్వరరావు తమ నివేదికలో ప్రస్తుతం ఇనిస్టిట్యూట్ ద్వారా సుమారు 200 మంది విద్యార్థులు ఉచిత లోదనను పొందుచున్నారని తర్వలో డిగ్రీ కోర్సుల సంస్కృత తరగతులు నిర్వహిస్తామని తెలిపారు

హిందీ మహా విద్యాలయ ఆంగ్లభాష విభాగం అధిపతి శ్రీ కె ఆర్. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు

గలబాలగూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

ఉస్మాన్‌షాహీ ప్రాంతంలోని గంగాబాలగూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి సంఘం కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు

అధ్యక్షుడు శ్రీ సుంగయ్యశర్మ ఉపాధ్యక్షుడు శ్రీ విశ్వనాథం, కార్యదర్శులు శ్రీయుతులు డి. ఆగమయ్య, కె వెంకటేశ్వరరావు, రామయ్య పంతుల్ కార్యదర్శి శ్రీమతి శారదాదేవి.

బలహీనవర్గాలకు తాత్కాలికంగా రక్షణ లివ్వడంలో తప్పేమీలేదు

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 పిటిఐ

తాత్కాలికంగా ఒక పరిమిత వ్యవధి వరకు ఉపయోగించుకోవలసుకుంటే మైనారిటీల బలహీనవర్గాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పించడం తప్పేమీకాదని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ అన్నారు

పనాజీలో కొన్ని వారాలకు పందల వేల సంవత్సరాలుగా అణచివేయబడుగుతున్నదనీ, ఈ అన్యాయాన్ని తొలగించడం అవసరం అయితే దీనివల్ల ఈ వరాలు పొందినవారు అసహనంగా ఉన్నా లేక పోయినా ఈ రక్షణలకు అంటిపెట్టి అట్టిపెట్టాలని ఆశించేవారుగా తయారు కాకుండా జాగ్రత్తపడాలని అన్నారు"అని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ఇక్కడ 'సెక్యులర్ డెమొక్రసీ' అనే పత్రిక ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

మనదేశ పరిస్థితుల నేపథ్యంలో "సెక్యులరిజం" ఎలా ఉండాలో చెబుతూ, ఇతర మతాల విషయంలో సహనంతో వ్యవహరించాలనీ, అన్ని మతాలను సమానంగా చూడాలనీ మత విశ్వాసాల విషయంలోనేగాక, ఇతర విషయాలలోకూడా సమానావకాశాలు కలిగి ఉండాలనీ అయిన చెప్పారు. మన రాజ్యాంగంలో సెక్యులరిజానికి స్పష్టమైన నిర్వచనం కలదని అయిన చెప్పారు

పణజీస్వామ్యం, సోషలిజం అలీన విదేశాంతరాలతో పాటు సెక్యులరిజం కూడా మన జాతీయ దృక్పథంలో అవిభాజ్యమైన భాగంగా భావిస్తారా? అని ప్రశ్నించగా, భారతంలో పలు సెక్యులరాలు గల సమాజంలో నయితే సెక్యులరిజమే అన్నివిధాలా ఉచితమైన భద్రమైన మార్గమని రాష్ట్రపతి సమాధానమిచ్చారు అయితే విదేశాంగ విధానానికి సంబంధించిన అంశాలతో ఈ ప్రశ్నను ముడిపెట్టడానికి ఆయన విముఖత చూపారు

"సెక్యులరిజాన్ని ఆదరించడంలో పెట్టుచిక్కులున్నాయనడంలో సందేహం లేదు. ఢాకా సమస్యలు మూర్ఖనమ్మకాలు గలవారు ఉన్నారు మరోవంక మతం పేరును తమ స్వార్థానికి వినియోగించుకునేవారుఉన్నారు అయితే మతోన్మాద, అవివేక విరోధక శక్తుల ప్రాబల్యాన్ని సెక్యులరిస్టువర్గాలు, దేశభక్తియుత వర్గాలు కూడ త్రిగా ఎదిరిస్తాయనీ నా నమ్మకం" అని రాష్ట్రపతి అన్నారు.

పనాజీలో ఇటీవల జరిగిన ఘర్షణలు ఈ దిక్కులను అవలోకించి అధిగమించవచ్చు అని శ్రీ అహమద్ అన్నారు

మతాలపై ఆధారపడే రాజకీయ పార్టీలవల్ల జాతీయతకు సమైక్యతకు హానికలుగుతుందనీ ఈ రాజకీయ పార్టీలకు మూలాధారం మతోన్మాదం అనైక్యతలనీ ఇండియన్ పార్టీలు సెక్యులర్ వ్యవస్థలో రాగలవనీ శ్రీ అహ్మద్ అన్నారు.

పాకిస్థానీయత్వం మతోన్మాదం జాతిలో పీడితులు తమస్థానాలనీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో పీడితుల తీవ్ర సమాదరం ఎదురవ్వనివిమనిబట్టుతకు ప్రగతికిఅలివృద్ధికి నేడు కూడా ఇవి అంతే సమాదకరంగా ఉన్నాయని చెబుతూ శ్రీ అహ్మద్ తాను తొలగిన నుండి ఈ సమాదకర ధోరణులకు వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెప్పారు

దృఢమైన ఆదునిక జాతీయ విలువలు లౌకిక మనము కుంగం మతం ప్రాంతం భాషలపై ఆధారపడిన సంకుచిత ధోరణులకు తావివ్వరాదని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ అన్నారు.

మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం

సికిందరాబాద్, సెప్టెంబర్ 15

దాన్ఖ్ లోని మత్స్య పారిశ్రామికుల పరిస్థితులు శ్రీ బాలలాగన్న అధ్యక్షతన ఇటీవల ఇక్కడ సమావేశమై మత్స్యపారిశ్రామికుల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించుకొన్నారు.

ఈ సమావేశ సమయం ఏర్పాటును పర్యవేక్షించడానికి శ్రీబాలలాగన్న కన్వీనర్‌గా శ్రీ జి వెంకటాచార్య కోశాధికారిగాగల అడహాక్ కమిటీ ఏర్పడినది.

రాజ్‌దార్‌ఖాన్ పేటలో గణేశ ఉత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

రాజ్‌దార్‌ఖాన్ పేటలో భారత యువజన సంఘం ఆధ్వర్యాన ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు గణేశ ఉత్సవాలు జరుగుతాయి

ప్రతిరోజు సాయంత్రం భజన కార్యక్రమం ఉంటుంది 23వ తేదీన రాత్రి 8 గంటలకు చిలాయకుని ఊరేగింపు జరుగుతుంది

నవంబర్ 9న ఇక్బాల్ పై చర్చాగోష్ఠి

హైదరాబాద్, సెప్టెంబర్ 15 పిటిఐ

అఖిలభారత ఇక్బాల్ శతజయంతి కమిటీ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన నవంబర్ 9, 10 తేదీలలో హైదరాబాద్‌లో అఖిలభారత స్థాయిలో ఒక చర్చాగోష్ఠి జరుగుతుంది

నెల్లిమర్ల జనపనార మిల్లు తెరిగి పని ప్రారంభించే సూచన

ఆంధ్రభూమి విలేకరి

విశాఖపట్టణం, సెప్టెంబర్ 15

ఆంధ్రదేశీయ సంఘటనలపట్ల లేబర్ ఆఫీసర్ శోసహా ఐదుగురు కార్మికుల మండలపడింతో గత జూలై 10న తెరిచి నుండి మూసివేయబడిన నెల్లిమర్ల జనపనార మిల్లులు తిరిగి త్వరలో పని చేయడం ప్రారంభిస్తాయని భావిస్తున్నారు

పోలీసులు ఈ ఆంధ్రదేశీయ కార్మికులను అదుపుకి తమని 60 మంది మిల్లు కార్మికులపై కేసులను నమోదు చేశారు మిల్లు యాజమాన్యం 142 మంది కార్మికులను తొలగించింది ఆగస్టు 22వ తేదీ లాకౌట్‌ను తొలగించినది అయితే కార్మికులు మాత్రం తొలగించిన 142 మంది తిరిగి పనిలోకి తీసుకొనే వరకు ఫ్యాక్టరీలోకి పోకూడదని నిరాకరించారు

తొలగించిన కార్మికులు తిరిగి తీసుకొనే వెసలుబాటు లేబర్ డిపార్టుమెంట్ మిల్లు యాజమాన్యంతో సంప్రదిస్తుందని కార్మికులు మాత్రం కర్మాగారానికి హాజరు కావాలని పట్టుపట్టారు సంఘటనలు జరిగినప్పుడు కలుగజేసుకున్న పోలీసు అధికారి ఒకరు గాయపడ్డారు

ఉద్యోగినుల వసతి గృహాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

పెద్ద నగరాలలోనూ చిన్న నగరాలలోనూ పనిచేసే ఉద్యోగినులకోసం వసతి గృహాల నిర్మాణానికి లేదా విస్తరణకు ప్రభుత్వేతర సంస్థలకు సహాయం చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది ఇందుకు అనుగుణంగా ఈ పథకం అమలు చేయగల్గిన ఈ పథకం అమలు చేయగల నిధులను సమకూర్చుతారు ఇందుకు సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది ఆగస్టు 15న ఢిల్లీలో జరిగిన పనికాలపు సమావేశంలో ఆమోదించిన పథకాలలో ఇది ఒకటి ఇప్పుడు రెండు కథలు అంతకు పైగా ఆదాయం ఉన్న పట్టణాలలో ఉద్యోగినులు తమ వసతి గృహాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడం పూర్వం నెలకు 600 రూపాయల వరకు జీతం పట్టే ఉద్యోగినులు వీరికి అర్హులు ఇందేది ఇప్పుడు 800లరూపాయల వరకు వేతనం పట్టేవారిని కూడా వసతి గృహాలలో చేర్చుకోవచ్చు

విదేశీభాషల బదులు హిందీలో చదువుకోవాలని రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 పిటిఐ

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ విద్యార్థులు విదేశీ భాషలకు బదులు హిందీలో చదువుకోవాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సూచించారు ముఖ్యంగా రాష్ట్ర, కేంద్ర సంబంధమైన పదజాలాన్ని హిందీలో తెలుగులోనికి అనువదించవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు

హిందీని జాతీయ భాషగా ప్రవేశపెట్టి ప్రోత్సహించడానికి ఇప్పటికే పనిచేస్తున్న సంస్థలను పునర్వ్యవస్థీకరించడానికి న్యాయమైన హిందీ పుస్తకాలను రచించడానికి హిందీ పదకోశాలు తయారు చేయడానికి హిందీ సాహిత్య పరిశోధనకు, దక్షిణాది రాష్ట్రాలలో ప్రచారం సమన్వయకరంగా నిర్వహించడానికి ఏర్పాటుచేసిన కార్యక్రమాలను పురస్కరించుకొని ఆయన మాట్లాడారు

తొలగించిన కార్మికులకు తిరిగి తీసుకొనే వెసలుబాటు లేబర్ డిపార్టుమెంట్ మిల్లు యాజమాన్యంతో సంప్రదిస్తుందని కార్మికులు మాత్రం ఫ్యాక్టరీకి హాజరు కావాలని పట్టుపట్టారు సంఘటనలు జరిగినప్పుడు కలుగజేసుకున్న పోలీసు అధికారి ఒకరు గాయపడ్డారు

సెలాసీపై సైనికన్యాయస్థానంలో విచారణజరుపాలనిఇథియోపియా ఉపాధ్యాయ సంఘం అభ్యర్థన

అడిస్‌అబాబా, సెప్టెంబర్ 15 (ఎ ఎన్ పి)

పదవీచ్యుతుడైన ఇథియోపియా చక్రవర్తి హైలీ సెలాసీని దేశ ద్రోహంనేరారోపణలపై సైనిక న్యాయస్థానంలో విచారించాలని 18 వేల మంది సభ్యులు గల ఇథియోపియా ఉపాధ్యాయ సంఘం కోరినది

ఒకప్పుడు తిరుగులేని అధికారాలుతల చక్రవర్తి గత గురువారం నుండి గృహ నిర్బంధంలో ఉన్నారని ఇక్కడ నిన్న తెలిసింది చక్రవర్తి రాజభవనమందిరాలలో ఒకదైన సజరన్ ప్రాంతంలోని బెయిటీ సెలి భవనంలో ఆయనను నిర్బంధించి ఉన్నారు. రాజధాని నగరానికి దక్షిణంగా 80 కిలోమీటర్ల దూరంలోఉన్న ఆ భవనం వద్ద సైనిక కాపలా ఏర్పాటు చేసి ఉన్నారు.

వారంరోజులపాటు జరిగిన ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం హైలీసెలాసీపై సైనిక న్యాయస్థానంలో విచారణ జరగాలని కోరినది. చక్రవర్తిని పదవీచ్యుతిని చేసిన సాయుధ బలాల సమన్వయ సంఘం తరవున ముగురు ప్రతినిధులు ఉపాధ్యాయ సంఘ సమావేశాలకు హాజరైనారు.

చక్రవర్తి విదేశాలలో నిల్వ చేసినట్లు చెబుతున్న అపారసంపదను ఇథియోపియాకు తిరిగి రావడానికి నిరాకరించడం ద్వారా ఆయన దేశానికి తీరని ద్రోహం చేశారని సమావేశం ప్రకటించినది.

చక్రవర్తి కుటుంబ సభ్యులందరినీ లైదులో పెట్టాలనీ రాజకుటుంబం తాలూకు సంపదను ప్రజలకు తిరిగి ఇవ్వాలని కూడా సమావేశం కోరినది.

నిర్బంధంలో ఉన్న చక్రవర్తితో కూడా ఆయన కుమారి ఉన్నట్లు తెలుస్తున్నారు.

రాజకుటుంబం సభ్యులలో ఇంతవరకు ఒక్కరిని మాత్రమే "అధికారికంగా" అరెస్టు చేశారు ఆయన పేరు ఇస్సాయాస్ దెస్సా. ఆయన లోగడ ఇథియోపియా రాయబారిగా పని చేశారు.

బొంబాయిలో ఆంధ్ర మహాసభ అధ్వర్యాన లలితకళా ప్రదర్శన

బొంబాయి, సెప్టెంబర్ 15 పిటిఐ

బొంబాయిలో ఆంధ్రమహాసభ, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీల అధ్వర్యాన బొంబాయిలో ఒక కళాప్రదర్శన నిన్న ప్రారంభమైంది ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎమ్ వి. కృష్ణారావు ఈ ప్రదర్శనను ప్రారంభించారు

రాజ్యపాల ఉపాధ్యక్షుడు శ్రీ జి మురహరి ఈసందర్భంగా జరిగినవక్తలకు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్‌లో వచ్చే ఏప్రిల్ 12న ప్రపంచ తెలుగు మహాసభలు జరిగిన తర్వాత, తెలుగులిపి పరిశోధనలకుగాను ఒక అంతర్జాతీయసంస్థ ఏర్పాటవుతుందని శ్రీ కృష్ణారావు తమ ప్రసంగంలో తెలియజేశారు

మనదేశంలోనివారికి విదేశాలనుండి వచ్చేవారికికూడా ఈసంస్థలో అధ్యయనం పరిశోధనా సౌకర్యాలు ఉంటాయి

ఆంధ్రప్రదేశ్‌లో మహారాష్ట్ర విద్యాసంఘం నిర్వహిస్తున్న రెండు కళాశాలలు నాలుగు జూనియర్ కళాశాలలు, ఒకమిడిల్ ఉన్నత పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటులు ఇస్తున్నదనీ మహారాష్ట్ర ప్రభుత్వంకూడా ఆంధ్ర విద్యాసంఘం కారికి ఇదువంటి సౌకర్యాలనే కల్పించగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు

శాహీనాయత్‌గంజ్‌లో గణేశ ఉత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 15

శాహీనాయత్‌గంజ్‌లో తెలుగు కళా సంఘం ఆధ్వర్యాన ఈ నెల 19 నుండి 28 వ తేదీ వరకు గణేశ ఉత్సవాలు జరుగుతాయి

21వతేదీన సాయంకాలం జరిగే సభలో కార్యక్రమాలకు మాన్యశ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గోపాల కృష్ణరావు ముఖ్య అతిథిగా వస్తారు.

పెద్దపల్లి లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

పెద్దపల్లి సెప్టెంబర్ 15

పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 11వ తేదీన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు కలెక్టర్ పి ఏ శ్రీ జి. నారాయణరావు, ప్రారంభోత్సవం చేసారు

పెద్దపల్లి అధ్యక్షుడు, ప్రదర్శన కమిటీ అధ్యక్షుడు శ్రీ జి రాంగోపాలరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

శ్రీ నారాయణరావు ఈ సందర్భంలో మాట్లాడుతూ విద్యార్థుల దృష్టిని వైజ్ఞానిక రంగం వైపునకు మళ్ళించడానికి ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసిన వారిని ఆయన అభినందించారు.

అంతకుపూర్వం జిల్లా విద్యాశాఖాధికారి ప్రదర్శన కమిటి కార్యదర్శి శ్రీ వి రామచంద్ర ప్యాగతోపన్యాసమిస్తూ, ఈ ప్రదర్శన జిల్లాలో 17వదనీ ముఖ్యంగా ఈ ప్రదర్శనను జిల్లా కేంద్రంలో తొలి తొలుత కేంద్రంలో ఏర్పాటుచేయడం ఇదే మొదటి సారి అని అన్నారు.

వైజ్ఞానికక్విజ్ ఏర్పాటుచేయడం ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యాన వైజ్ఞానిక చలనచిత్ర ప్రదర్శనలఏర్పాటు చేయడం ఈ సారి ప్రదర్శనలో చెప్పుకోదగిన అంశాలని ఆయన అన్నారు

పెద్దపల్లి ఆర్ డి ఓ శ్రీ పి. మరకీదర్ రావు మాట్లాడుతూ, విజ్ఞానశాస్త్ర నిపుణులు ఇతర దేశాలకు వెళ్ళడాన్ని నివారించి, వారి బాగోగులను చూడడానికి ఒక ట్రస్టు ఏర్పాటుచేయాలన్నారు.

డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వరదయ్య కూడా ప్రసంగించారు.

మున్సిపల్ సిబ్బందిపై చెయ్యి చేసుకొన్న వర్తకునికి జైలు శిక్ష

మచిలీపట్నం, సెప్టెంబర్ 15 (పిటిఐ)

1972 మే నెలలో అక్రమ ఆక్రమణలను నిర్మూలించడానికి వచ్చిన మున్సిపల్ సిబ్బందిపై చెయ్యిచేసుకొన్నందుకు మచిలీపట్నం నెండి బంగారు వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్ పాండురంగారావుకు బక్కడి ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ పన్నెండు సంవత్సరం జరిగిన ప్రజలకిక్షతో పాటు, 500 రూపాయల జరిమానాను విధించారు.

మెట్టుపల్లిలో సర్వోదయ మిత్రమండలి స్థాపన

కరీంనగర్, సెప్టెంబర్ 15

కరీంనగర్ జిల్లా సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ జి వెంకట రామారావు మెట్టుపల్లిలో సర్వోదయ మిత్రమండలిశాఖ నిర్మాణము గావించారు శ్రీ జూన గంగారాం కన్వీనర్‌గా శ్రీ కోరుంట్ల దొంతుల పర్వయ్య, శ్రీ తలలపల్లి నారాయణ, శ్రీ జి పాపయ్య, శ్రీ దొంతుల శంకరయ్య సభ్యులుగా నియమితులయ్యారు

రామన్నపేటలో పాఠశాల భవన ప్రారంభోత్సవం

రామన్నపేట, సెప్టెంబర్ 15

రామన్నపేటలోని నారిజనవాడలో పాఠశాల కోసం 7 వేల 500 రూపాయల ఖర్చుతో నిర్మించిన భవనానికి ప్రముఖ అధ్యక్షుడు శ్రీ జి ఆనందరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

[illegible] శ్రీ కె ఆర్ [illegible] రావు [illegible] పాల్గొన్నారు.

[illegible] అధికారులు [illegible] తీసుకున్నారు

Printed by K. V. Pattabhiram B.A. for the Proprietors of The Andhra Bhoomi Ltd. Sarojini Road Secunderabad Managing Editor Sri Kota Pattabhiram B. A. Andhra Bhoomi Press Sarojini Road Secunderabad

★ టెక్స్‌టైల్ కార్నివాల్ నేడే ప్రారంభం ★ టెక్స్‌టైల్ కార్నివాల్ నేడే ప్రారంభం ★ టెక్స్‌టైల్ కార్నివాల్ నేడే ప్రారంభం ★ టెక్స్‌టైల్ కార్నివాల్ నేడే ప్రారంభం

మీకు పండుగ శుభాకాంక్షలు

దేశంలోని సుప్రసిద్ధ బట్టల మిల్లులు అందజేస్తున్నాయి

జీయాజీ ఓ.సి.ఎమ్ అంబికా, మోడి, వీకే గార్మెంట్స్, లక్ష్మీ, టి.ఐ.టి. మహేశ్ లాల్, బాంబేడైయింగ్, సారదా, శ్రీరామ్ ప్యారగాన్ వస్త్రాలపై

భారతదేశపు సుప్రసిద్ధ బట్టల మిల్లులు పండుగల సందర్భంగా మీకిస్తున్న ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోండి. ధరలు పెరిగిపోతూ సతమతమవుతున్న క్లిష్టమైన ఈ రోజులలో దగ్గర పడుతున్న పండుగలకు చవకగా కొనుక్కొనడానికి ఇదొక అరుదైన అవకాశం. పండుగ స్టాకుల నుంచి మిల్లులు నేరుగా మీకిస్తున్న ఈ తగ్గింపు రేట్లను చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. టెక్స్‌టైల్ కార్నివాల్ అంటనగరాలలో రెండు కోట్ల మాత్రమే ప్రారంభించబడుతోంది. కొద్ది రోజులే నడుపబడుతుంది. త్వరపడి వెంటనే సందర్శించండి.

		మార్కెట్ రేటు	కార్నివాల్ రేటు
ఊలీఊలీ 644 చీరలు	ఒక్కొక్కటి	80/—	65/—
మోషిమోషి నైలెక్స్ చీరలు	..	90/—	69/75
అమెరికన్ ఊలీ 644 ప్రింటెడ్ చీరలు	..	120/—	95/—
ప్యారగాన్ ప్రింటెడ్ ఆర్గంజాచీరలు	..	88/—	65/—
ప్రింటెడ్ టెరీవాయిల్ చీరలు	..	50/—	29/75
మట్కా చీరలు	..	80/—	43/—
ప్రింటెడ్ నిటెడ్ షిఫాన్ చీరలు	..	95/—	68/—
2X2 బ్లౌజ్ పీసులు		11/25	7/95
డబుల్ నిట్ ప్యాంటు పీసులు		120/—	88/—
టెరికాట్ ప్యాంటు పీసులు		55/—	40/—
ఓ.సి.ఎమ్. టెరివూల్ సూటింగులు	మీటరు	98/—	65/75
80X20 ఫ్యాన్సీ టెరీన్ షర్టింగులు		30/—	19/50
డబుల్ నిట్ షర్టింగులు		16/75	12/50
జీయాజీ ప్రింటెడ్ కాటన్		6/50	5/50

టెక్స్‌టైల్ కార్నివాల్

1 ఫ్యాషన్స్ పొరూము
రేడి హైదరీ క్లబ్ ఎదుట బషీర్‌బాగ్ హైదరాబాద్

2 విజై సేల్స్ ఎంపోరియం
క్లాక్‌టవర్ ఎదుట సుల్తాన్‌బజార్, హైదరాబాద్

ad. vaktuna